# మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 94 | 28 శనివారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, కృష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.


తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


# కేజీవ్రాల్ ,సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత

- ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప ఆధారాలేవీ
- కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు
- హైకోర్టులో సవాల్ చేస్తామని సిబిఐ వెల్లడి




న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 మన నేషనలిస్ట్ వాయిస్

ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపిం చడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది.

# మా పెళ్లి విందుకు రండి

మోడీ అమిత్‌షాలను ఆహ్వానించిన విరోషా జంట



న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 మన నేషనలిస్ట్ వాయిస్

గురువారం పెళ్లి చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న రిసెప్షన్ ఏర్పాట్లలో ఉన్నారు. గురువారం ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో వీరి పెళ్లి జరిగింది. ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం.. సాయంత్రం కొడవ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. ఈ పెళ్లికి అతి కొద్ది మంది బంధుమిత్రులను మాత్రమే ఆహ్వానించారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో చాలా గ్రాండ్‌గా రిసెప్షన్ నిర్వహించనున్నారు. రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. విజయ్, రష్మికలు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రిసెప్షన్‌కు రావాలని ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం అందించారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. పెళ్లి రిసెప్షన్‌కు రావాలని అహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్విటేషన్‌తో పాటు వినాయకుడి విగ్రహాన్ని కూడా ఆయనకు అందించారు. విజయ్, రష్మికల జంట ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# అమెరికా వీసా పాలసీల్లో గందరగోళం

45శాతం తగ్గిన విద్యార్థుల సంఖ్య

ఇండియన్ మేనేజ్‌మెంట్ కోరసులకు పెరిగిన డిమాండ్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 మన నేషనలిస్ట్ వాయిస్

ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లాలనేది ఒకప్పుడు ఎంతోమంది భారతీయ విద్యార్థుల కల. కానీ.. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అమెరికాలో వీసాలపై నెలకొన్న అనిశ్చితి, ట్రంప్ పరిపాలనలో తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికాకు వెళ్లి చదువుకోవాలనే భారతీయ విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన శ్వేతపత్రంలోని అంశాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. అమెరికా యూనివర్సిటీల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఆగస్ట్ 2025 నాటికి 45 శాతం తగ్గిందని శ్వేతపత్రంలో స్పష్టం చేసింది. అయితే.. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. ఇండియన్ గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌కు దరఖాస్తుల సంఖ్య అంతర్జాతీయంగా 25 శాతం పెరగడం విశేషం.

# బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం

జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన

జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు

జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ , మంత్రి పొన్నం




హైదరాబాద్,ఫిబ్రవరి27 మన నేషనలిస్ట్ వాయిస్

దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు.

# హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు

దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన

అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన

మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు




హైదరాబాద్,ఫిబ్రవరి27 మన నేషనలిస్ట్ వాయిస్

శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

## బకాయిల కోసం రూ.745 కోట్లు విడుదల



హైదరాబాద్,ఫిబ్రవరి27 మన నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం కావడంతో పాటు, ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు.


# బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం


క్యాతనపల్లిలో రౌడీయిజం చేసిన బాల్క సుమన్

హింసకు తామెప్పుడూ వ్యతిరేకం: మంత్రి వివేక్

మంచిర్యాల,ఫిబ్రవరి27 మన నేషనలిస్ట్ వాయిస్

ఇప్పటి వరకు ఏ ఒక్క బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయించలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వెళ్తుంటే మమ్మల్ని అడ్డుకుని బీఆర్ఎస్ నాయకులు దాడులు చేశారని ఫైర్ అయ్యారు. బాల్క సుమన్ ట్రాఫిక్ కోన్‌ను మా కార్లపై విసిరాడని.. కావాలనే మాపై ఉద్దేశ్యపూరితంగా దాడులు చేశారని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో జరిగిన దాడి ఘటనపై మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించారు. కావాలనే బీఆర్ఎస్ నాయకులు మాపై ఉద్దేశ్య పూర్వకంగా దాడులు చేశారన్నారు. శుక్రవారం చెన్నూరులో మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. క్యాతనపల్లి మున్సిపాలిటీ పాలక వర్గ ఎన్నికను అడ్డుకుంటున్నానని నాపై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇండ్లు కట్టడంలో మోదీ పోటీ పడుతుంటే

- పేదల ఇండ్లను కూల్చడంలో రేవంత్ రెడ్డి పోటీ పడుతున్నారు
- రేవంత్ తీరు మారకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చేస్తారు
- ఎన్నికల ముందు హామీలిచ్చి వాటిని ఎగ్గొట్టడంలో కేసీఆర్ ను మించి పోయారు
- మున్సిపల్ ఎన్నికలైపోగానే 'రైతు భరోసా' వేస్తామన్నారు కదా?
- రైతు భరోసా మూడు వాయిదాల పేరుతో రైతులకు రూ.27 వేల కోట్లు బాకీ పడ్డారు
- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాతపెడితేనే బుద్ది వస్తుంది
- ముస్లిం అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటే ముస్లిం అని సీఎం చెప్పారు కదా
- మరి ఒవైసీ, రేవంత్ రెడ్డిలకు ఎక్కడ చెడిందో చెప్పాలి
- కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపించే దమ్ము కాంగ్రెస్ కు లేదని లేఖ రాయండి
- అప్పుడు కాళేశ్వరం అంశాన్ని కేంద్రం చూసుకుంటుంది
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- 51వ డివిజన్ లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి

**కరీంనగర్ మన నేషనలిస్ట్ వాయిస్**

"ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు నిర్మించింది. మోదీ గారు పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇచ్చే విషయంలో పోటీ పడుతుంటే... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చే విషయంలో పోటీ పడుతోంది."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. నానా కష్టాలు పేదలు అప్పోసప్పో చేసి బతకడానికి ఇండ్లు కట్టుకుంటే వాటిని కూల్చడం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పనితీరు మారకపోతే...రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చివేస్తారని చెప్పారు. తక్షణమే పేదల ఇళ్ల కూల్చివేతను ఆపాలని, లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈరోజు కరీంనగర్ లోని 51వ డివిజన్ లో రూ.16 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ భండారి వేణుసహా పలువురు నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే....కరీంనగర్ లోని 51వ డివిజన్ లో రూ.16 లక్షల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాం. ఈ డివిజన్ లో వర్షం వస్తే ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆ నిధులతో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్నం. స్థానిక కార్పొరేటర్ భండారి వేణును భారీ మెజారిటీ గెలిపించి నమ్మకం ఉంచి ప్రజలకు ధన్యవాదాలు చెబుతున్నా. ఇచ్చిన మాట ప్రకారం కేంద్రం నుండి పెద్ద ఎత్తు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను కాంగ్రెస్ పెద్దలపై ఒత్తిడి తెచ్చి తీసుకొస్తా. రాజకీయాలకు తావివ్వకుండా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా. ఇతర పార్టీల నేతలకు కూడా విజప్తి చేస్తున్నా. కలిసి కట్టుగా పనిచేస్తూ నిధులు తీసుకొచ్చి కరీంనగర్ ను ఆదర్శంగా అభివృద్ధి చేస్తాం. ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారే తప్ప రాజకీయ విమర్శలను పట్టించుకోరని విషయాన్ని గుర్తు చేసుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వం "రైతు భరోసా" ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా వేస్తామని ఫిబ్రవరి 4న మిర్యాలగూడలో రేవంత్ రెడ్డే ప్రకటించారు. ఇట్లాంటి హామీలు చాలా ఇచ్చారు. మాట తప్పారు. వాస్తవానికి ముఖ్యమంత్రి నోటి నుండి ఏ మాట వచ్చినా శాసనం కావాలి. కానీ రేవంత్ రెడ్డి, ఆయన మంత్రులు కేసీఆర్ దగ్గర ట్రైనింగ్ తీసుకుంటున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయరు. నమ్మించి ఓట్లేయించుకుని మోసం చేస్తారు. రైతు భరోసా ఇస్తామని చెప్పి, రూ.9 వేల కోట్లు రడీగా ఉన్నాయని పదేపదే చెబుతూ వార్తలు రాయించుకున్నారు. కానీ ఇంతవరకు ఆ ఊసే లేదు. అధికారంలోకి వచ్చాక రైతు భరోసా ఒక దఫా ఎగ్గొట్టారు. ఎన్నికలొస్తే ఏదో ఒక హామీని తూతూ మంత్రంగా అమలు చేసినట్లు నటించి వార్తలు రాయించుకోవడం... ఆ ఎన్నికలైపోగానే వాటిని మర్చిపోవడం వాళ్లకు అలవాటైంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలొచ్చే టైంలో మళ్లీ ఏదో ఒక డ్రామాలాడతారు. రాష్ట్ర ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో 6 గ్యారంటీలను అమలు చేయకపోయినా, డీఏలు, ఫీజు రీయంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోయినా ఓట్లేశారు. దీంతో కాంగ్రెస్ నేతల్లో అహంకారం పెరిగిపోయింది. ఏ హామీని అమలు చేయకపోయినా ఓట్లేస్తున్నారని చెబుతున్నారు. అందుకే ఈసారి ప్రజలంతా కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టాలి. రైతు భరోసా గురించి కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు. ఆ పైసలు రైతుల ఖాతాల్లో వేసే ఆలోచన సీఎంకు లేదు. మూడు రైతు భరోసా వాయిదాలు కలిపితే రూ.27 వేల కోట్లు ఇవ్వాలి. కానీ ఇవ్వరు. మహా అంటే ఒక రైతు భరోసా వాయిదాను చెల్లించి మిగితావి చెల్లించకుండా మోసం చేయాలని చూస్తున్నారు. ప్రజలు తెలివైన వాళ్లు. తక్షణమే రైతు భరోసాను చెల్లించాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాసిన. తక్షణమే రైతు భరోసా చెల్లించకపోతే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేతలు తప్ప సాధించింది ఏముంది? నానా కష్టాలుపడి పేదలు ఇండ్లు కట్టుకున్నరు. పోనీ ఇల్లు కట్టేటప్పుడు అధికారులు ఎందుకు అభ్యంతరం చెప్పలేదు? అప్పోసప్పో చేసి బతకడానికి చిన్ని ఇల్లు కట్టుకుంటే ఆ పేదల ఇండ్లను కూల్చడానికి మీకు మనసెలా వచ్చింది? పేదలు ఇండ్లు కట్టుకోవద్దా? ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు కట్టించినం. మోదీ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టడానికి ముందుకు వస్తుంటే.... కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పేదల ఇండ్లను కూల్చే విషయంలో పోటీ పడుతోంది. రేవంత్ రెడ్డి పనితీరు మారకపోతే... ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చివేస్తారు.మేం వాస్తవాలు మాట్లాడితే కేంద్రం ఏమిచ్చిందని ఎదురుదాడి చేయడం సీఎం, మంత్రులకు అలవాటైంది. కేంద్రం ఇచ్చిన నిధుల వివరాలన్నీ ఆధారాలతోసహా ప్రజల ముందుంచాం. మరి మీరు 6 గ్యారంటీల పేరుతో హామీలిచ్చారు. కేంద్రానికి చెప్పి ఆ హామీలను మేనిఫెస్టోలో పెట్టారా? హామీలు ఇచ్చింది మీరు... అమలు చేయాల్సింది మీరే... ఇండ్ల కూల్చివేతపై బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు రెండూ ఒక్కటే. మున్సిపల్ ఎన్నికల్లోనూ కలిసే పోటీ చేశాయి. కలిసే పదవులు పంచుకున్నాయి. ఇప్పుడు ఒకరికి ఒకరు పడనట్లు డ్రామాలాడుతున్నారు. మరి వాళ్లిద్దరికి ఎక్కడ చెడిందో వాళ్లే చెప్పాలి.కాళేశ్వరంలో అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు గత ఎన్నికల్లో మాట్లాడారు. మేం కూడా అదే చెప్పాం. ఈ అంశంపై విచారణ జరిపే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి లేదని రేవంత్ రెడ్డి ఒప్పుకుంటే మేం విచారణ చేపట్టేందుకు సిద్ధం. ఆ మేరకు లేఖ రాయాలని సీఎంను కోరుతున్నా.





## స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా రూరల్ డి సి పి , బి లక్ష్మీనారాయణ

**గంపలగూడెం, మన నేషనలిస్ట్ వాయిస్**

అత్యంత వైభవంగా జరగనున్న నెమలి వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు, స్వామివారి కళ్యాణ మహోత్సవం కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా భారీ బందోబస్తు పోలీస్ శాఖ ఏర్పాటు చేసిందని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా రూరల్ డి సి పి బి లక్ష్మీనారాయణ ఐపీఎస్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల, స్వామి వారి కల్యాణ మహోత్సవం 28-2-2026 తేదీ నుండి5-3-2026 తేదీ వరకు జరుగు నేపథ్యంలో శుక్రవారం నాడు డిసిపి లక్ష్మీనారాయణ ఆలయ పరిసరాలను, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను క్షేత్రస్థాయి నుండి పరిశీలించారు, వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపు లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నిఘా సీసీ కెమెరాల ను పెంచాలని, మఫ్టీ పోలీసుల పహారా ఉండాలని, శాంతి భద్రతల విషయంలో ఎక్క డా రాజీ పడే ప్రసక్తే లేదని డిసిపి లక్ష్మీనారాయణ అన్నారు. శాంతి భద్రత ల, బందోబస్తు విషయంలో ఆలయ అధికారులు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తమకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఏ సి పి వై ప్రసాదరావు, తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే గిరిబాబు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య, గంపలగూడెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి అనిల్ తదితరులు పాల్గొన్నారు



## కొలనూరు ఊర చెరువు వంగిన కరెంట్ పోల్స్, అగ్రహం వ్యక్తం చేసిన ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ మాటూరి నరసయ్య

**పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి 27 మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**



ఓదెల మండలం కొలనూరు గ్రామంలోని ఊర చెరువు వద్ద వంగిపోయిన కరెంటు స్తంభాలు, కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగల ప్రమాదకర పరిస్థితిపై ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ మాటూరి నరసయ్య గళమెత్తారు. గ్రామ ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మాటూరి నరసయ్య మాట్లాడుతూ, "చెరువు ప్రక్కనే వంగిన విద్యుత్ స్తంభాలు, నేలకు చేరువగా ఉన్న తీగలు ఎప్పుడైనా ప్రమాదానికి దారితీసే పరిస్థితిలో ఉన్నాయి. వేసవికాలంలో నీళ్లు త్రాగడానికి వచ్చే పశువులు కరెంటు షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. అదే విధంగా చెరువుకు వెళ్లే మహిళలు, పిల్లలు, యువకులు కూడా ప్రాణహానికి గురయ్యే అవకాశం ఉంది. అధికారులు వెంటనే స్పందించాలి" అని డిమాండ్ చేశారు.అదేవిధంగా, గత వేసవిలో ఈతకు వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ఈ చెరువులో మునిగి మృతి చెందిన విషాద సంఘటనను ఆయన గుర్తు చేశారు. "ఆ ఘటన గ్రామాన్ని శోకసంద్రంలో ముంచింది. అలాంటి మరొక విషాదం జరగకముందే భద్రతా చర్యలు తీసుకోవాలి. చెరువు వద్ద హెచ్చరిక బోర్డులు, రక్షణ ఏర్పాట్లు చేయాలి" అని కోరారు. గ్రామ సర్పంచ్ మరియు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి వంగిన స్తంభాలను సరిచేసి, ప్రమాదకర తీగలను తొలగించాలని మాటూరి నరసయ్య స్పష్టం చేశారు. ప్రజల ప్రాణ భద్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా మాటూరి నరసయ్య అభిప్రాయానికి మద్దతు తెలుపుతూ, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## కుట్రలు పటాపంచలు కడిగిన ముత్యంలా కవితక్క

- కుట్రదారులకు చెంపదెబ్బ కోట్టే విధంగా తీర్పు ఇచ్చిన న్యాయ స్థానం
- మీ.గుంజపడుగు హరిప్రసాద్ జిల్లా అధ్యక్షులు తెలంగాణ జాగృతి

**కరీంనగర్. మన నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ లో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్స్ పంపిణి చేసి సంబరాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధినేత్రి కవితక్క మీద పెట్టిన తప్పుడు కేసును పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఈరోజు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టివేయడం చాలా సంతోషకరం. కవితక్క పై పెట్టిన ఢిల్లీ లిక్కర్ కేసు అనేది తప్పుడు కేసు అని రౌస్ ఎవెన్యూ కోర్టు తేల్చి చెప్పి కేసులు కొట్టివేయడం సంతోషకరమైన విషయం సిబిఐ పెట్టిన లిక్కర్ లో కేసులో స్కాం లేదని కోర్టు తీర్పు ఇచ్చిందని వారు అన్నారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం కావాలని రాజకీయంగా దెబ్బ కొట్టడం కోసమే ఇలాంటి తప్పుడు కేసులకు పాల్పడిందని ఈ కేసులో కవిత అక్క తో పాటు కేజ్రీవాల్ మనీష్ సిసోసిడా అందరికీ క్లీన్ చీట్ వచ్చిందని అన్నారు. నిజం నిప్పులాంటిది ఎప్పటికైనా ధర్మం గెలుస్తుంది సత్యం నిలబడుతుంది చెప్పడానికి ఈ తీర్పే నిదర్శనం. తెలంగాణ ఆడబిడ్డపై అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి న్యాయ స్థానంలో చెప్ప దెబ్బ లాంటి తీర్పు వచ్చిందని తెలంగాణ ప్రజలు రాబోయే ఈ కలలో అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెబుతారని వారు అన్నారు. రాజకీయంగా సహకరించాని వారిపైన ఇలాంటి అక్రమ కేసులు పెట్టడం మానుకోకపోతే ప్రజలే బిజెపి పార్టీకి బుద్ది చెబుతారని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, అధివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, జిల్లా సీనియర్ నాయకులు వారల శ్రీనివాస్, రంగరవేణి లక్ష్మణ్, పిన్నింటి సంగీత రెడ్డి, యండి సల్మ, పూదరి రజేశ్వరి గౌడ్, కుర్ర పోచాయ్య, గాలిపల్లి రాత్కకర్ చారి, యండి హుసైన్ జంగ అపర్ణ, బండ అశోక్, సంతోష్ యాదవ్, కుర్ర కౌసిక్, బసవేణి రాజేందర్, కొత్తురి రఘు, గుండెటి తిరుపతి పుసాల పవన్, వీణ రజీ తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రా

**కరీంనగర్ మన నేషనలిస్ట్ వాయిస్**




కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్ గా చిత్రా మిశ్రా శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్ , పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముత్తంగిలో రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

మైనార్టీ నాయకులు అబేద్ ఆధ్వర్యంలో నిర్వహణ

**పటాన్చెరు / మన నేషనలిస్ట్ వాయిస్:**

ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే రంజాన్ పవిత్రం మాసం సందర్భంగా నిరుపేదలకు బట్టలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని రామరాజునగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబేద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, మెరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.



## స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో

**గంపలగూడెం, మన నేషనలిస్ట్ వాయిస్**

స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నేల సంధ్యకు తిరువూరు ఆర్డిఓ కె మాధురి సూచించారు ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా.28-2-26 తేదీ నుండి5-3-2026 తేది వరకు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై ఆలయ ఆవరణలో సంబంధిత డిపార్ట్ మెంట్ వారితో సమావేశం నిర్వహించి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను తిరువూరు ఆర్డీవో కే మాధురి శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య, గంపలగూడెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి అనిల్ ,మండల తహసిల్దార్ వి రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యంతో ముందుకు సాగాలి...

## - సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్













**మన నేషనలిస్ట్ వాయిస్ (ధర్పల్లి)**

పదవ తరగతి పూర్తయ్యాక విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ అన్నారు మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ హై స్కూల్ ప్రైవేట్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫేర్వెల్ పార్టీలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రులు ఇంటర్ నుండి విడిపోవటం విద్యార్థులకు కొంత బాధాకరం అయినప్పటికీ ఫేర్వెల్ పార్టీ ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని ఆయన గుర్తు చేశారు ఇంటర్ నుండి డిగ్రీ వరకు విద్యార్థులు క్రమశిక్షణతో మెదులుతు మంచి లక్ష్యంతో ముందుకు సాగాలని కోరారు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలకు నెరవేర్చాలని ఆయన విద్యార్థులకు సూచించారు ప్రతి ఒక్కరికి పేదరికం శాశ్వతం కాదని ఉన్నత చదువులు చదివి న వ్యక్తులు ఎందరో సంపన్నులుగా ఎదిగారని ఆయన తెలిపారు తాము ఏ స్థాయిలో ఉన్నప్పటికీ కష్టపడి చదివించిన తల్లిదండ్రులను గురువులను మర్చిపోవద్దని ఆయన సూచించారు కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన ప్రేక్షకుల్ని ఆకర్షించాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బిఏ శ్రీకాంత్ డైరెక్టర్లు మహేష్ ప్రశాంత్ నర్సయ్య హైదరాబాద్ విజన్ హైస్కూల్ చైర్మన్ సతీష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూరు చిన్న బాలరాజు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తో మ్మిది పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# నేటి నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం

**గంపలగూడెం, మన నేషనలిస్ట్ వాయిస్**

తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన, ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం , నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేటి నుండి(28-2-2026) తేదీ5-3-2026 వరకు జరుగుతాయని, నేడు 28-2-2026 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. ప్రతిరోజు స్వామివారికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు తిరునగరి గోపాలచార్యులు చే నిత్య పూజలు, అలంకరణ కార్యక్రమాలు జరుగుతాయి. శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు శ్రీమాన్ పరాశరం విక నసాచార్యులు వారి ఆధ్వర్యంలో సకల జన నయనానంద కరముగా జరుపబడును. నేడు శనివారం అంకురార్పణ( స్వామివారిని పెండ్లి కుమారుని చేయుట), ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ ,ప్రాత :కాలర్చనాలు, శ్రీ స్వామివారికి అభిషేకము పెండ్లి కుమారుని చేయుట, సాయంత్రం 6 గంటలకు మంగళ వాయిద్యము, విశ్వక్సేన పూజ, పుణ్య హవాచ న, బేరి పూజ, బలిహరణ, ధ్వజపట ప్రతిష్టాపన, నీరాజన మంత్ర పుష్పము,. ఆదివారం నాడు శేష వాహన మహోత్సవం, ఉదయం స్వామివారికి విశేష పూజలు, శ్రీ స్వామివారు శేష వాహన రూడు లై తిరువీధులు వేయించేయును. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రుక్మిణి, స్వచ్ఛభామ అమ్మవార్ల"ఎదురు కోల" ఉత్సవం అంగరంగ వైభవంగా జరుగును. 2-3-2026 సోమవారం నాడు శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవం. ఉదయం స్వామివారికి విశేష పూజలు, సాయంత్రం గ0 5-30 నిమిషములకు శ్రీ వేణుగోపాలస్వామి వారు మంగళ వాయిద్యములతో చత్ర చామరాది ఆందోలికలతో ,భజన మేళ తాళములతో తిరువీధులు వేంచేయుచు కళ్యాణ మండప ప్రవేశము చేయుదురు. రాత్రి 9 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండిత శ్రీమాన్ పరాశరం వేంకట రమణాచార్యులు వారి ఆధ్వర్యంలో సకల జన నయనానందకరంగా జరుపబడును.



# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి ఎంపీ, మున్సిపల్ చైర్మన్

**మన నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27**


యాదాద్రి భువనగిరి జిల్లా నూతనంగా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి ని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ల పల్లి శ్రీవాణి రవి కుమార్ మర్యాదపూర్వకంగ కలిశారు.



# జాతీయ అధ్యక్షు రాలుగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు శుభాకాంక్షలు

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ పీబ్రవరి 27**

సునత్ర పవర్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఇటీవల ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షురాలిగా నియమితులైన సందర్భంగా,మద్దిశెట్టి సామేలు ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ జాతీయ కార్యనిర్వాహణ మండలి (ఎగ్జిక్యూటివ్ మెంబర్), ఒడిశా రాష్ట్రం & ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి సామెల్ , సునేత్రి పవర్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆమె నాయకత్వంలో పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధి మరియు ప్రజాసేవలో కలిసి ముందుకు సాగుదామని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



# రాష్ట్రస్థాయి క్రీడలలో సత్తా చాటిన నైన్ పాక విద్యార్థులు

**చిట్యాల ఫిబ్రవరి 27 మన నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండలం జడ్పీహెచ్ఎస్ నైన్ పాక పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలలో పాల్గొని సత్తా చాటారు ఇందులో సాఫ్ట్ బాల్ క్రీడలో భూపాలపల్లి జిల్లాకు రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం సాధించడంలో నైన్ పాక విద్యార్థులు కీలకపాత్ర వహించారు అదేవిధంగా బేస్బాల్ మరియు బాల్ బ్యాడ్మింటన్ క్రీడలలో కూడా రాష్ట్రస్థాయిలో పాల్గొన్నారు. అని ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామం నుండి రాష్ట్రస్థాయిలో పాల్గొని జిల్లాకు మూడవ స్థానం సాధించి పెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు మరియు ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఫిజికల్ డైరెక్టర్ బి ప్రసాద్ మాట్లాడుతూ మెదక్ లో జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్బాల్ క్రీడలలో ఎస్. వర్షిత్ ,డి .సనత్ సూర్య ,కె .స్వేచ్ఛ, టి. వాగ్దేవి పాల్గొని భూపాలపల్లి జిల్లాకు తృతీయ స్థానం సాధించడంలో కీలకపాత్ర వహించారు అని తెలిపారు మరియు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్రస్థాయి బేస్బాల్ క్రీడలో పి .భరత్ ,కే. రాజు ,పి .పవన్, కళ్యాణ్ ,జి. మధువర్యా పాల్గొన్నారు .మరియు ఖమ్మంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ లో ఎం శివకుమార్ పాల్గొన్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుధాకర్, ప్రణీత, పల్లవి ,రఘు ,రాజయ్య ,నాగరాజు, రఘునాథ్ ,శ్రీనివాస్, ఓదేలు ,సిఆర్పి తిరుపతి పాల్గొన్నారు. మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని క్రీడాకారులకు ఫిజికల్ డైరెక్టర్ కి శు భాకాంక్షలు తెలియజేశారు.



# కరుణగిరి యూత్ క్రికెట్ టోర్నీ బ్రోచర్ ఆవిష్కరించిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ పీబ్రవరి 27**


ఖమ్మం: కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీ నుంచి పాలేరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ పోటీలు కేంద్రీయ విద్యాలయ రోడ్ మైదానంలో జరుగనున్నాయి. టోర్నీ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ యువనేత ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో ఎంపీని వారి నివాసంలో కలసి బ్రోచర్‌ను విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇటువంటి టోర్నమెంట్ల నిర్వహణ అవసరమని పేర్కొంటూ.. పోటీలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో.. టోర్నీ నిర్వాహకులు అక్కిరాజు నరేష్, పీ.సంపత్, జి. శ్రీకాంత్, నాయుడు, పవెల్, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ పిబ్రవరీ 27**

శుక్రవారం గణేశ్వరం పాఠశాలలో శ్రీమతి కె విజయ శ్రీ మేడం పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామపంచాయతీ సర్పంచ్ బి నాగేశ్వరావు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సుశీల ఉప సర్పంచ్ వల్లూరి శ్రీనివాసరావు గ్రామ కార్యదర్శి రాజు మాజీ సర్పంచ్ నీలిమ రమేష్ . మండల మండల విద్యాశాఖ అధికారి బి రాములు వివి పాలెం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ ఉపాధ్యాయ వివిధ సంఘాల నాయకులు కట్ట శేఖర్ పారుపల్లి నాగేశ్వరావు ఎస్.కె డి రమేష్ కేశవరావు రమేష్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు వారి బంధుమిత్రులు వివిధ మండల యమ్యూలు ఎంఈఓ లు రిటైర్డ్ మాస్టర్లు సీనియర్ రిటైర్డ్ సంఘ నాయకులు కృష్ణమోహన్ సార్ మధు మోహన్ దాసు పాఠశాల మాజీ హెడ్మాస్టర్ చల్లా శ్రీనివాసరావు పంచాయతీ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు విద్యా తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని రేపు పదవి విరమణ పొందుతున్న కే విజయ్ శ్రీ కి ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం చేపడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ కే రఫీ పాషా ధ్యక్షులుగా తొలి పలుకులు విజయలక్ష్మి మేడం సభ నిర్వాహకులు లేడి బోయిన గోపాల్ రావు సన్మాన పత్ర ఉపన్యాసకులు మజార్ మేడం వందన సమర్పణ ఎన్ వెంకటేశ్వరరావు చేయడం జరిగింది. ఈ కార్యక్రమకు హాజరైన అందరికీ పేరుపేరునా వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాం





# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో

## భూదాన్ భూముల విషయంలో కేటీఆర్ వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ పీబ్రవరి 27**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూదాన్ భూములపై ప్రతిపక్షాలు తలా ఒకమాట చెపుతున్నాయన్నారు...పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన విమర్శించారు..జిల్లా మంత్రులను మూర్ఖులంటున్న కేటీఆర్ అతి పెద్ద మూర్ఖుడని ఆయన మండిపడ్డారు..గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పరిష్కారం చేయకపోవడం వల్లే ఇప్పుడు ఈ విషయం రాద్ధాంతం అయిందని ఆయన.అన్నారు..ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములకు పరిష్కారం చూపించబోతుందని ఆయన పేర్కొన్నారు..జిల్లా మంత్రులు పేదలకు వ్యతిరేకం కాదని ఆయన చెప్పారు..ఇందిరమ్మ రాజ్యంలో వారు మంత్రులుగా ఉండి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని ఆయన తెలిపారు. దళారుల మాటలు విని ఇక్కడ నివాసం ఉంటున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రభుత్వం మంచి దారి చూపించే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పారు..అర్హత ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన స్పష్టం చేశారు..ప్రతిపక్షలు ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ ఇలా పేద ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన చెప్పారు..మూడు సంవత్సరాలు ఇక్కడే ఉండండి అని బి ఆర్ ఎస్ నాయకులు వచ్చి మోస పూరిత మాటలు చెపుతున్నారని వారిలాగా మోసం చేసే ప్రభుత్వం కాదని ఆయన అన్నారు..ఇళ్ళు కోల్పోయిన అర్హులైన పేదలకు ప్రభుత్వ స్థలంలోఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని ఆయన చెప్పారు.భూదాన్ భూముల్లో పేదల నుండి డబ్బులు వసూలు చేసిన వారిని శిక్షించాలని కలెక్టర్ ను కోరడం జరిగిందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ,మేయర్ పూనకోల్లు నీరజ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,సాధు రమేష్ రెడ్డి,కమర్తపు మురళి, బాలగంగాధర్ తిలక్,గౌస్,బచ్చలకూరి నాగరాజు,గంగరాజు తదితరులు పాల్గొన్నారు..





## రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

**- బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్**

**(మన నేషనలిస్ట్ వాయిస్) ఫిబ్రవరి 27, పినపాక ప్రతినిధి.**



అశ్వాపురం: ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల దీ=ా పార్టీ కార్యాలయం నందు పత్రిక విలేకరుల తో మాట్లాడుతూ రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని అశ్వాపురం మండల దీ=ా పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. యాసంగి వరి నాట్లు పూర్తి అయి రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేయడంలో జాప్యం చేయడం తగదని అన్నారు,మున్సిపల్ ఎన్నికలు అనంతరం రైతుబంధు ఇస్తామని హడావిడిగా ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు మాట నిలబెట్టుకోలేదన్నారు మొదట డిసెంబర్ ఆపై సంక్రాంతి ఇప్పుడు మార్చి అంటూ రైతుబంధును వాయిదా వేస్తూ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని విమర్శించారు రైతు బంధు చెల్లించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయరని పేర్కొన్నారు పంచాయతీ ఎన్నికల్లో రైతుల ఓట్ల కోసం ఒకసారి మాత్రమే రైతుబంధు ఇచ్చి ఆ తర్వాత సహకార ఎన్నికలను కూడా రద్దు చేయడం వెనక రైతుబంధు ఇవ్వాలనే ఉద్దేశం లేదనే ఆరోపించారు రైతుబంధును కేవలం ఎన్నికల ఎరగా వాడుతున్నారని రైతులు తెలంగాణ ప్రజానీకం భావిస్తు న్నారని అన్నారు ఇప్పటికైనా రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని 2 లక్షల రుణమాఫీ సైతం పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ను కలిసిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

**మన నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27**

యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి ని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కలిసి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కలెక్టర్ అనురాగ్ జయంతి,ని భువనగిరి మున్సిపాలిటీ తోపాటు 23 వ,వార్డు అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.



## ఇంటి వద్దకే భద్రాచలం శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ పీబ్రవరి 27.**

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ తలంబ్రాలను భక్తులకు ఇంట్టి వద్దనే అందజేయాలని ఆర్టీసీ లాజిస్టిక్ విభాగం నిర్ణయించింది. మార్చి 27 న భద్రాచలంలో అత్యంత వైభవంగా జరగబోయే శ్రీరామనవమి వేడుకలను దృష్టిలో ఉంచుకొని వివిధ కారణాల వల్ల భద్రాచలం కు వెళ్లలేని భక్తుల కొరకు దేవదాయ శాఖ సహకారంతో ఇంటి వద్దకు కళ్యాణ తలంబ్రాలను చేరవేయబడునని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ. సరిరామ్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాలు ప్యాకెట్లు పొందాలనుకునే భక్తులు ఆన్లైన్లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూటీజిఆర్టీసిలోగొస్టిక్.గో వీ.ఇన్ నందు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కార్గో సెంటర్లయందు 151 రూపాయలు చెల్లించి బుక్ చేసుకోవచ్చుని తెలిపారు. ఈ విధంగా బుక్ చేసుకున్న తలంబ్రాలను కళ్యాణోత్సవం అనంతరం భక్తుల ఇంటి వద్దకే చేరవేయబడునని తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను ఖమ్మం కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిప్యూటీ ఆర్.ఎం. యు. రాజ్యలక్ష్మి, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, ఎకౌంట్స్ ఆఫీసర్ జ్యోత్స్న, పర్సనల్ ఆఫీసర్ శ్యామలాదేవి మరియు కార్గో సిబ్బంది పాల్గొన్నారు. బుకింగ్ వివరాలకు ఖమ్మం: 9154298583మధిర & సత్తుపల్లి 9154298585కొత్తగూడెం మరియు ఇల్లందు:9154298582భద్రాచలం మరియు మణుగూరు: 9154298586 సంప్రదించగలరని తెలిపారు.



## పెద్ద షాపూర్ తండాలో డ్వాక్రా భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ రవి నాయక్

**శంషాబాద్. ఫిబ్రవరి 27. మన నేషనలిస్ట్ వాయిస్ .**

పెద్ద షాపూర్ తండాలో ప్రజల అవసరాలన్నీ తీర్చడం కోసం అంచలంచెలుగా పనులను చేపడతానని ఆ గ్రామ సర్పంచ్ రవి నాయక్ తెలిపారు . పెద్ద షాపూర్ తండా గ్రామ పంచాయతీలో డ్వాక్రా సంఘాల సమాఖ్య నూతన భవనం నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. డ్వాక్రా సంఘాల కోసం నిర్మిస్తున్న భవనం ద్వారా మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు . పెద్ద షాపులు తండాలో గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని రవి నాయక్ వివరించారు. నూతన పాలకవర్గం సభ్యులు. గ్రామ కార్యదర్శి. మహిళ సంఘం సభ్యులు గ్రామ మాజీ ప్రజ ప్రతినిధులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు



## సుల్తాన్ పల్లి - కాచారం రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచులు ప్రభాకర్ గౌడ్ రామ్ గోపాల్

**రెండు కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు పనులు ప్రారంభం**

**శంషాబాద్. ఫిబ్రవరి 27. మన నేషనలిస్ట్ వాయిస్**

సుల్తాన్ పల్లి గ్రామంలోని హనుమాన్ టెంపుల్ నుండి శంషాబాద్ - షాబాద్ రహదారిపై ఉన్న కాచారం రోడ్డు వరకు కేంద్ర ప్రభుత్వం ( సి ఆర్ ఆర్. జి రామ్ జి స్కీం కింద మంజూరి అయిన ) 2 కోట్ల రూపాయల నిధులతో ఈ రోడ్డును నిర్మిస్తున్నట్లు సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్ . కాచారం సర్పంచ్ పొగాకు రాంగోపాల్ తెలిపారు . బిటి రోడ్డు పనులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారము తో కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే రెండు గ్రామాల మధ్యన రాకపోకలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని వారు తెలిపారు . శంకుస్థాపన కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్. కాచారం గ్రామ సర్పంచ్ పొగాకు రామ్ గోపాల్, మాజీ సర్పంచ్ దండు ఇస్తారి ,ఉప సర్పంచ్ దండు శివ కుమార్ ,కాచారం ఉప సర్పంచ్ పొగాకు రాజ్ కుమార్ ,పంచాయతీ కార్యదర్శి ప్రదీప్. వార్డు సభ్యులు నర్సింగ్ ముదిరాజ్, ఎల్గని రాజు గౌడ్, పోతుల బల్వంత్ రెడ్డీ. కాచారం గ్రామ వార్డు సభ్యులు,నాయకులు తేరుపల్లి సిద్దయ్య, మల్లికార్జున్, జనార్ధన్, మైలారం అశోక్, ఎండీ నజీర్, నీరటి సుధాకర్, నోముల మహేందర్ , కరోబార్ బాల్ రాజ్, క్యామ సాయి, కావలి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా డా . కే.వి.కృష్ణారావు ఎన్నిక

**ఖమ్మం బ్యూరో**

**మన నేషనలిస్ట్ వాయిస్ పీబ్రవరి 27**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా డా . కే.వి. కృష్ణారావు ను ఎన్నికచేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ప్రకటించారు. తనికి ఇచ్చిన ఈ పదవి పట్ల డా.కే.వి. కృష్ణా రావు సంతోషము వ్యక్తం చేస్తూ , పదవిని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు కి ప్రత్యేక ధన్యవాదాలను ,కృతజ్ఞతల ను తెలియ చేశారు. మున్ముందు రెట్టింపు ఉత్సాహం తో తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం,వారి సంక్షేమం కోసం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయించడం కోసం పోరాడుతానని అన్నారు.





Lr.No. AP 058/26. Date: 26-2-2026.

నియామక ఉత్తర్వులు


తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గా, శ్రీమతి/శ్రీ పుసులేటి నాసరయ్య s/o ... గారిని నియమిస్తూ, మీరు సంఘం యొక్క నిబంధనలకు లోబడి, సంఘసభ్యులను విస్తరించుటకు, తెలంగాణ ప్రజల మరియు ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చుటకు, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యము కొరకు, ఆత్మగౌరవము, సంక్షేమము కొరకు కృషి చేయాలని కోరుతూ, మీపై విశ్వాసముతో ఈ నియామక ఉత్తర్వులు జారీచేయనైనది.

To.
Pusupuleti Naasaraiah
Surpanch.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**మన నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27**

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు.వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో శుక్రవారం కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పరిశీలనలో తహసీల్దార్ జయంత్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.



# మోకాళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయవద్దు

## మెడికవర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాకేష్

**మన నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27**

మోకాళ్ల నొప్పుల సమస్యలతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆర్థోపెడిక్ మరియు ఆర్థోస్కోపిక్ సర్జన్ డాక్టర్ రాకేష్ సూచించారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోకాళ్ల నొప్పులు ప్రస్తుతం వయోవృద్ధులకే కాకుండా యువతలో కూడా అధికంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఎక్కువసేపు నిలబడటం, అధిక బరువు, క్రీడలలో గాయాలు, కాల్షియం లోపం వంటి కారణాల వల్ల ఈ సమస్యలు వస్తాయని చెప్పారు. ప్రారంభ దశలోనే వైద్యం తీసుకుంటే శస్త్రచికిత్స అవసరం లేకుండా మందులు, ఫిజియోథెరపీ ద్వారా నయం చేసుకోవచ్చన్నారు. మోకాళ్లలో వాపు, కదిలించేటప్పుడు చప్పుళ్లు రావడం, మెట్లు ఎక్కేటప్పుడు నొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. సమస్య తీవ్రమైతే ఆర్థోస్కోపీ వంటి ఆధునిక చికిత్సలతో వేగంగా కోలుకునే అవకాశముందని వివరించారు. ప్రస్తుతం మెడికవర్ ఆసుపత్రిలో ఆధునిక పరికరాలతో తల నుంచి పాదాల వరకు అన్ని రకాల శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం, నియమిత వ్యాయామం, బరువు నియంత్రణతో మోకాళ్ల సమస్యలను తగ్గించుకోవచ్చని సూచించారు. మెడికవర్ ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, లక్ష్మీరాజం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ప్రభుత్వం వారిని ఆదుకోవాలి

## ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలి.

**మన నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 27, పినపాక ప్రతినిధి.**

--తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, వారిని ఆదుకోవాలని గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ మాజీ కన్వీనర్, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు తెలంగాణ ఉద్యమంలో అనేకమంది విద్యార్థులు, యువకులు, ముందుండి పోరాడి ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని, విద్యార్థులు యువకులు మహిళలు కార్మికులు ప్రజలు సకల జనులు అందరూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగితే నీళ్లు, నిధులు, నియామకాలు, స్వయం పాలన జరుగుతుందని, తమ బతుకులు బాగుపడతాయని, జీవితాలు మారుతాయి అనే ఉద్దేశంతో ప్రత్యక్షంగా పోరాటాలకు దిగి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అనేకమంది ఆందోళన నిర్వహించారన్నారు. ప్రధానంగా విద్యార్థి జేఏసీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటానికి నడుం బిగించారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగితే తమ జీవితాలు బాగుపడతాయని, ఉద్దేశంతో నిరుద్యోగ యువత ఉద్యమాలకు శ్రీకారం చుట్టరన్నారు... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత అధికారం చేపట్టిన టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి తెలంగాణ ఉద్యమ కారులను, అమరులైనటువంటి కుటుంబాల ఉద్యమకారులను గుర్తించడంలో విఫలమైందన్నారు తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన చనిపోయినటువంటి అమరవీరుల కుటుంబాలను 1200 మంది పైగా అమరులయ్యారని ప్రభుత్వం చెప్పిందని, కానీ కేవలం కొంతమంది ఉద్యమకారులను మాత్రమే గుర్తించారన్నారు. ఉద్యమంలో పాల్గొన్న అనేకమంది ఉద్యమకారులను గుర్తించడంలో విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన అమర వీరుల కుటుంబాలను మరియు ఉద్యమకారులను గుర్తించి, వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామని, పింఛన్లు అందజేస్తామని, ఇంటి స్థలాలు అందజేస్తామని, ప్రభుత్వ పథకాలు ఇస్తామని, హామీ ఇచ్చిందని, హామీ ప్రకారం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఉద్యమకారుల ఊసు పట్టింపు లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం జరిపిన ఉద్యమకారులను గుర్తించాలని,ఉద్యమ సమయంలో ప్రభుత్వం ప్రీవినియం అరెస్టుల ద్వారా కేసులు పెట్టారని ,వాటి ఆధారంగా



కూడా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడం సులువుగా అవుతుందని వారు గుర్తు చేశారు. ఎన్నో ఆశలతో ఉద్యమాలు నిర్మించిన విద్యార్థులు నేడు వయసు పైబడి ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటన్నింటిని ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాలని కోరారు గత ప్రభుత్వం లాగా కాకుండా ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు....

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**మన నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా,పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను. సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం,హాల్ టికెట్ల తనిఖీ,బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



# శాంతినగర్ అంగనవాడి కేంద్రంలో పిల్లలకు పలకలు బ్యాగ్స్ పంపిణీ

- నిరుపయోగంగా ఉన్న బోరు పునరుద్ధరణ
- అంగన్వాడీ కేంద్రానికి కిటికీలు వితరణ
- 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 27**

వైరా లోని శాంతినగర్ లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో పిల్లలకు పలకలు స్కూల్ బ్యాగ్స్ శుక్రవారం అందించారు. అంగన్వాడి కేంద్రానికి కిటికీలు లేని కారణంగా అవసర నిమిత్తం నాలుగు కిటికీలను అందించారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న మంచినీటి బోరును అధికారులతో మాట్లాడి పునరుద్ధరించారు. బోర్న్ ను పునరుద్ధించటం పట్ల ఆ వార్డు ప్రజలు కౌన్సిలర్ వరలక్ష్మిని శ్యాం బాబు అభినందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వరలక్ష్మి మాట్లాడుతూ 20 వార్డులో కావలసిన మౌలిక సదుపాయాలను అందిస్తామని వార్డులో మంచినీటి సమస్య డ్రైనేజీ రహదారుల మరమ్మత్తు చేయించుట తన ముఖ్య ఉద్దేశం అని ఆమె ఈ సందర్భంగా తెలిపారు ప్రతి బజారులో చెత్తాచెదారం పడవేయకుండా మున్సిపాలిటీ చెత్త బండిలో వేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి వార్డులో ప్రతిరోజు పర్యటిస్తానని వార్డు సమస్యలను దగ్గరుండి చూసి పరిష్కరించే విధంగా ప్రజల సహకారంతో కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు20వ వార్డు ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ బిఖ్య ఎస్ కే రహీం పండు ఎస్కే రజిద్ గుగులోతు లక్ష్మీబాయి దుర్గా విజయ్ గడ సందుల దర్గయ్య తేజ రవి తేజ సైదులు కొమ్ము భాస్కర్ భానోత్ బావ సింగ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





# పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**మన నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఫిబ్రవరి 27**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన నక్క మల్లయ్య మంజుల కుమారుడు నవీన్ వివాహము చిట్యాల పట్టణ కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో జరగగా అట్టి వివాహమునకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, జనంపల్లి మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, నార్కెట్ పల్లి మాజీ ఎంపీటీసీ దుబ్బాక పావని శ్రీధర్, జనంపల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ, వార్డు మెంబర్లు నక్క రాణి రాములు, నల్ల సైదులు, నాయకులు అనంతోజు రాజు, బీరం రాంరెడ్డి, రేముడాల వెంకన్న, మల్లెబోయిన కృష్ణ, ఎర్రబోయిన సత్తయ్య, చొప్పరి ఉపేందర్, పోషబోయిన నాగరాజు, మల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



# మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు పథకాలు - కలెక్టర్ గరిమ అగ్రవాల్

- బోయినపల్లి మండలం నర్సింగాపూర్ లో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ప్రారంభం - మత్స్య కార్మికులకు పరికరాల పంపిణీ

**మన నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27**

మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో రూ. 8 లక్షల 91 వేలతో మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, శుక్రవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శ్రీనివాస్, ఎన్ ఎఫ్ డీబీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ కన్నప్ప, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎస్వీ మురుగన్, జిల్లా మత్స్య అధికారి సౌజన్యతో కలిసి ప్రారంభించారు. నర్సింగాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి అందించారు. అనంతరం చేప పిల్లల పెంపకం చేసే యూనిట్ ను ప్రారంభించారు. చేప పిల్లల ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు చేప పిల్లలకు వేసే దాణా, మందులు, చేపల వేటలో వినియోగించే వలలు, పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఉపాధి పొందేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని వివరించారు. ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ చొప్పరి రాంచంద్రం, అధికారులు ప్రకాష్ ముత్తు, సునీల్ కుమార్, విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# పీఎంశ్రీ కార్యక్రమాల అమలు పరిశీలన

## పలు విద్యాలయాల్లో పరిశీలించిన పీఎంశ్రీ నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్, అర్బన్ ఎఫైర్స్ జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్

**మన నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27**

పీఎం శ్రీ కింద జిల్లాలోని పలు విద్యాలయాల్లో అమలు అవుతున్న కార్యక్రమాలను పీఎంశ్రీ నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్, అర్బన్ ఎఫైర్స్ జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని మోడల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయాలను సందర్శించారు. మోడల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయంలో పీఎంశ్రీ కింద అమలు చేస్తున్న కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఆయా పాఠశాలలో పూల మొక్కను నాటారు. పీఎంశ్రీ కింద జిల్లాలోని ఆయా స్కూల్ లలో చేపట్టిన పనులను త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులను పాఠ్యాంశాలతో పాటుగా అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపేట తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రదర్శనలు, ఇతర కార్యక్రమాలను అభినందించారు. అన్ని విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో రాణించేలా ప్రోత్సాహం అందించాలని సూచించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పీఎంశ్రీ అమలు పై సమీక్షించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, పాఠశాల విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనార్దన్ రావు, సమగ్ర శిక్ష రాష్ట్ర కోఆర్డినేటర్ విక్రమ్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ దబ్బెడ హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం దేశ భవిష్యత్తుకు పెట్టుబడి

## పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు

**మన నేషనలిస్ట్ వాయిస్ బ్యూరో జగిత్యాల న్యూస్ (ఫిబ్రవరి 27):**

విద్యావ్యవస్థను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ ప్రభుత్వానికి అందించిన ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ 2026 సుదీర్ఘ రిపోర్టులో ఉపాధ్యాయుల వేతనాలు మార్కెట్ ప్రమాణాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయని అనడం అనుచితమైనది మరియు వాస్తవాలకు విరుద్ధమైనవి అని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు అన్నారు శుక్రవారం కథలాపూర్ మండల ప్రాథమిక పాఠశాల తక్కల్లపల్లి ప్రధానోపాధ్యాయులు గుర్రాల భారతి చంద్రశేఖర్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి హాజరై వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే వ్యక్తులు బాధ్యత వారి భుజాలపై ఉంటుంది అలాంటి మహోత్తర సేవ చేస్తున్న ఉపాధ్యాయుల జీతాలను ఎక్కువగా పేర్కొనడం వారి కృషిని తక్కువ చేసి చూపించే ముఖ్య ప్రయత్నం అవుతుంది అని వారన్నారు జీతాలు అనేవి సాధారణంగా ధరల పెరుగుదల కు అనుగుణంగా సవరించబడతాయి నిత్యావసర వస్తువుల ధరలు వసతి ఖర్చుల వంటి అంశాలు పెరుగుతున్నప్పుడు ఉద్యోగుల జీవన వ్యయం కూడా పెరుగుతుంది అందువల్ల జీతాల సవరణ చేయడం సహజమైన పరిపాలన ప్రక్రియ ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల జీతాలను అత్యధికంగా పేర్కొంటూ రిపోర్టు ఇవ్వడం సమచితం కాదు ఇది వారి వాస్తవ పరిస్థితులను బాధ్యతలను అర్హతలను పరిగణలకు తీసుకొని వాక్యంగా భావించవచ్చు ఉపాధ్యాయుల కు పదోన్నతులు సీనియారిటీ ద్వారా కాకుండా పారామీటర్ల ద్వారా అనడం అర్థరహితం అవగాహనరాయిత్యం మరియు సర్వీసు రూల్స్ పూర్తిగా వ్యతిరేకం హెచ్ఎం పోస్టులు 50% నియామకం ద్వారా నియమించడాన్ని కూడా వ్యతిరేకిస్తున్నాం కేవలం పదోన్నతి ద్వారా మాత్రమే భర్తీ చేస్తారు అలాగే కొనసాగడం సమంజసం అలాగే కొనసాగించాలని కోరుతున్నాం ఉపాధ్యాయుల



అర్హతలకు సంబంధించి ఎన్ సి టి ఈ అనేది భారత ప్రభుత్వం స్థాపించిన జాతీయ స్థాయి విద్యా శిక్షణ సంస్థ సూచించిన విధంగా ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులు అర్హతలు కలిగి ఉన్నారు తదుపరి నియామకం కూడా వాటి ఆధారంగానే జరగాలని వారన్నారు అనంతరం గుర్రాల భారతి గారి సేవలను కొనియాడారు భారతి గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేష్ తక్కలపల్లి గ్రామ సర్పంచ్ రాజ గంగారం మండల విద్యాధికారి నరేష్ పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు ధరందీప్ పాటిల్ హరినాథ్ వాజిద్ ప్రసన్న దీప్తి ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

## దేశ వ్యాప్తంగా ప్రారంభం అయింది

**మన నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27**

కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మహేష్ పెంటల పత్రిక సమావేశం నిర్వహించి తెలియజేశారు..జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ కార్యక్రమం కోసం తెలంగాణలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా అడ్ హాక్ కోఆర్డినేటర్ లను నియమించారు కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గా మహేష్ పెంటల ని జనసేన పార్టీ నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి ,రాష్ట్ర నాయకత్వానికి, పార్టీ ప్రచార కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఇంచార్జి =ఖ సాగర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల26 నుండి ప్రారంభమై మార్చి 10 వరకు ఉంటుంది. పార్టీ పెద్దల అదేశాలమేరకు మహేష్ పెంటల- 9553077086 నియోజకవర్గాల వారీగా ఉద్యమి సభ్యత్వం విజయవంతం చేయడం కోసం అడ్ హాక్ కమిటీ నీ మరియు సాదక్ లని నియమిస్తారు సాదక్ లు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఊరు ఊరు తిరిగి విస్తృతంగా నిర్వహిస్తారు.మెంబర్షిప్ టూ లీడర్షిప్ అనే ప్రోగ్రాంలో భాగంగా పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు,జనసైనికులు వీరమహిళలను గుర్తించి నాయకులుగా తీర్చిదిద్దే పద్ధతికి పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు . మార్చి10 వరకు సభ్యత్వ నమోదు నిర్వహిస్తారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రవికాంత్, వంగరి సాయి కిరణ్, సందిరి శ్రీకాంత్,నాంపెల్లి విష్ణు, అల్లే శ్రీకాంత్, నెరేళ్ల నరేష్, మెడుదుల అనిల్ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున పోటీచేసిన అభ్యర్థులు నల్లా ప్రవీణ్,అన్నారం సాయికుమార్, సాగల జీవన్,దికొండ అశోక్,నాయకులు కట్ల సాయి,శ్రీకాంత్ ఐశ, ఎల్లం గౌడ్, లవణ్, భారత్, అరవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

**మన నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఫిబ్రవరి 27**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో రామన్నపేట లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద ఆసుపత్రి సౌజన్యంతో శుక్రవారం కక్కిరేణి గ్రామంలో వైద్యులు 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా లయిన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్స్ బోయ గాలయ్య , కార్యదర్శి డాక్టర్ వనకంటి భాస్కర్ రావు మాట్లాడుతూ క్లబ్బు ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే కక్కిరేణి గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించామని, 15 మంది యువకులు రక్తదానం చేశారన్నారు. క్లబ్బు సేవలను మరింత విస్తృతపరచడానికి సమాయత్తమవుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూల సిద్ధప్ప, సంజీవరెడ్డి, యాపాల కృష్ణారెడ్డి, అనువర్ణా దేవి, గుత్త నరసింహారెడ్డి, బొడ్డు సురేందర్, గ్రామీణ యువత తదితరులు పాల్గొన్నారు.





# గురువుల స్థానంలో విద్యార్థులు ఒక రోజు గురువులుగా విద్యార్థులు

## ప్రతి విద్యార్థి పరిపాలన విధానాన్ని తెలుసుకోవాలి:హెచ్ఎం కోటీశ్వర్ రెడ్డి

**మన నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 27**

నేటి విద్యార్థులు కుటుంబస్థాయి నుండి దేశ స్థాయి వరకు పరిపాలన పై అవగాహన కలిగి ఉండాలని నల్లగొండ జిల్లా చండూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. కోటీశ్వర్ రెడ్డి అన్నారు.శుక్రవారం చండూరు ఉన్నత పాఠశాలలో జరిగిన స్వపరిపాలన దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం వల్ల పరిపాలన వ్యవహారాలను అవగతం చేసుకోవాలని అన్నారు.ప్రధానోపాధ్యాయురాలిగా గౌతమి, ముఖ్యమంత్రిగా ఋషిపాక శివ,ఎమ్మెల్యేగా ఋషిపాక చరణ్,కలెక్టర్ గా కారింగు ఐశ్వర్య,ఆర్ జె డిగా భాస్కర్ ప్రసాద్,ప్రిన్సిపల్ సెక్రటరీగా శాంతి,డీఈవోగా పవిత్ర ప్రధాన భూమికను పోషించారు.సుమారు 50 మంది విద్యార్థులు ఒకరోజు పాఠశాల ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో సందడి చేశారు.చండూరు ప్రధాన కూడలిలో సీఎం,ఎమ్మెల్యేల భారీ ర్యాలీ నిర్వహించగా గ్రామస్తుల నుంచి మంచి స్పందన వచ్చింది.సీఎం పాఠశాలకు చేరుకున్న సందర్భంగా జరిగిన సమావేశంలో సీఎం శివ పాఠశాలకు కోటి రూపాయల నజరానా ప్రకటించారు. ఒకరోజు అధికారులు ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయ బృందం దిగ్విజయంగా నిర్వహించారు.



# న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం చేయాలి - గూడెపు రాజేందర్

**శంషాబాద్ . ఫిబ్రవరి 27 . మన నేషనలిస్ట్ వాయిస్.**

ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడం కోసం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి తక్షణమే అమలు చేయాలని రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గూడెపు రాజేందర్ డిమాండ్ చేశారు . తెలంగాణ న్యాయవాదులు శుక్రవారం చేపట్టిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ బార అసోసియేషన్ తరపున న్యాయవాదులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గూడెపు రాజేందర్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు న్యాయం చేయడంలో న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమైనదని తెలిపారు. దురదృష్టవశాత్తు ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోయాయని దీనితో వారికి రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులకు రక్షణ కల్పించడం కోసం రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉన్నదని అన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలుచేయాలని గూడెపు రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . చలో సెక్రటేరియట్ ముట్టడిలో బాగంగా రాజేంద్రనగర్ కోర్టు న్యాయవాదులు సుదాకర్ రెడ్డి. ప్రతాప్ గౌడు. శ్రీదర్ రెడ్డి. పగుడాల సిద్దేశ్వర్ గౌడ్ తదితర న్యాయవాదులు పాల్గోన్నారు.



# సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘంఆధ్వర్యంలో హైకోర్టు జడ్జిలకు రాజన్న ప్రసాదాన్ని అందించిన సిరిసిల్ల న్యాయవాదులు

**మన నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27**

సిరిసిల్ల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ ఎన్ తుకారాంజి ని మరియు బిల్డింగ్ కమిటీ చైర్మన్ జస్టిస్ కె లక్ష్మణ్ ని రాజన్న జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రావు,సీనియర్ న్యాయవాదులు జి భాస్కర్ రెడ్డి ఎస్ వసంతం జి అంజయ్య జనరల్ సెక్రెటరీ వెంకటి కోశాధికారి వేముల నరేష్ అన్నల్దాస్ వేణు హైకోర్టుకు వెళ్లి కలిసి రాజన్న ప్రసాదాన్ని అందించనైనది.




# బరిలో నిలుస్తా కొత్వాల్ గూడ డివిజన్ లో బిజెపి జెండా ఎగరవేస్తా

**శంషాబాద్. ఫిబ్రవరి 27 మన నేషనలిస్ట్ వాయిస్**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొత్వాల్ గూడ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా రంగంలో నిలిచి బిజెపి జెండా ఎగరవేస్తానని ఆ పార్టీ సీనియర్ నాయకుడు కొండ పరమేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు జరిగిన బిజెపి అభ్యర్థిగా రంగంలో దిగడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి. జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజభూపాల్ గౌడ్. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అండదండలతో కొత్వాల్ గూడ డివిజన్ బరిలో నిలుస్తానని అన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో అమలు జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరినీ ఆకట్టుకుంటున్నాయని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సురక్షితమైన సుపరిపాలన అందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక దేశంగా అవతరిస్తున్నదని దీనికి నరేంద్ర మోడీ పరిపాలననే కారణమని అన్నారు . గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో మొట్టమొదటిసారిగా బిజెపి భారీ మెజార్టీతో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోబోతుందని పరమేశ్వరుడు ధీమా వ్యక్తం చేశారు . శంషాబాద్లో సైతం బిజెపి బలమైన శక్తిగా ఎదిగిందని పార్టీకి నాయకులు కార్యకర్తలు వెన్నుదన్నుగా ఉండి విజయకేతనం ఎగురవేయబోతున్నారని అన్నారు . స్థానిక పార్టీ అధినాయకుల సహకారంతో నాయకులు కార్యకర్తలు అందరిని ఏకతాటిపై నడిపించి విజయ బావుటా ఎగరవేస్తామన్నారు.

# స్త్రీనిధి బకాయిలను తక్షణమే పూర్తి చేయాలి

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 27 (మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

జిల్లాలో స్త్రీనిధి రుణాల ప్రగతి అతి తక్కువగా ఉండటం మరియు రెండు లక్షల రూపాయల కంటే ఎక్కువ బకాయిలు ఉన్న నూరికి పైగా గ్రామ సంఘాల కార్యదర్శులపై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళింది సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశానికి సంబంధిత క్లస్టర్ సమన్వయకర్తలు, స్త్రీనిధి సిబ్బంది హాజరయ్యారు.గత సమావేశంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రతి గ్రామ సంఘ కార్యదర్శిని వ్యక్తిగతంగా ప్రశ్నిస్తూ సమీక్ష నిర్వహించారు. మార్చి 5, 2026 లోపు అన్ని బకాయిలను పూర్తిగా వసూలు చేసి శాతం వందకు వంద రికవరీ సాధించడంతో పాటు రుణ ప్రణాళికను కూడా శాతం వందకు వంద పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అలా చేయని పక్షంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్య 58 ప్రకారం వేతనాలను నిలిపివేయడం మాత్రమే కాకుండా సంబంధిత వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్త్రీనిధి తిరిగి చెల్లింపుల మొత్తాలను ఎవరైనా దుర్వినియోగం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా క్లస్టర్ సమన్వయకర్తలు, స్త్రీనిధి మేనేజర్లు, సహాయ మేనేజర్లు మార్చి 5వ తేదీ వరకు వసూళ్లు పూర్తయ్యేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. శాతం వంద ప్రగతి సాధించని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు.రికవరీ శాతం వంద సాధించి సభ్యులకు సకాలంలో రుణాలు మంజూరు చేసినట్లయితే కేవలం పదకొండు శాతం తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయని వివరించారు. ఇతర సూక్ష్మ ఆర్థిక సంస్థల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకుని పేదరిక బారిన పడకుండా సభ్యులను రక్షించగలమని పేర్కొన్నారు.గ్రామ సంఘాల్లో ప్రతి నెల బకాయిల చెల్లింపు నమోదు పత్రాలు సక్రమంగా నిర్వహించాలని, గడువు తేదీకి ముందుగానీ లేదా గడువు తేదీ నాటికిగానీ వసూళ్లు పూర్తి చేయాలని సూచించారు. సమష్టి కృషితో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని గ్రామ సంఘాల కార్యదర్శులు మరియు సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, ప్రాంతీయ మేనేజర్ ఆర్. దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.



# మాట ఇచ్చాం నానాజీ పూర్ కు బస్సు తెచ్చాం - తోకల శ్రీనివాస్ రెడ్డి





**శంషాబాద్. ఫిబ్రవరి 27. మన నేషనలిస్ట్ వాయిస్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామానికి నూతనంగా బస్సు సర్వీస్ను ఏర్పాటు చేసినట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ మైలార్ దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామానికి బస్సు సర్వీస్ కొరకు ప్రజలు ముఖ్యంగా విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని వివరించారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో బిజెపి పార్టీ అభ్యర్థి తరపున నిర్వహించిన ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో గెలిచినా ఓడిన గ్రామానికి బస్సు సర్వీసు తెప్పిస్తానని మాట ఇవ్వడం జరిగిందని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారులతో పలుమార్లు చర్చించి బస్సు సర్వీసు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. నూతన బస్సు సర్వీసు మంజూరు చేయడంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంతో సహకారం అందించాలని గ్రామస్తులు తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు . కార్యక్రమానికి సర్పంచ్ స్థానిక ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి బస్సు లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు విద్యార్థులు యువకులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. గ్రామాలలో అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని మరొకసారి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్-రాజు. ఉప సర్పంచ్ విజయ్ కుమార్, వంగ మహేందర్ రెడ్డి మునుగుల రాజిరెడ్డి ,వార్డు సభ్యులు మున్నూరు సిద్దులు , మైలారం రాధికా-శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి ,సిద్దేశ్వర్ గౌడ్, సంతోష్ కుమార్, వెంకటేష్ గౌడ్,మైలారం దర్శన్, మైలారం కృష్ణ, శ్రీనివాస్ గౌడ్ స్థానిక యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటి వంటల రుచులు అందుబాటు ధరల్లో

## మమతా రోడ్ ట్యాంక్‌బండ్ వద్ద విస్తార కిచెన్ ఘన ప్రారంభం

**ఖమ్మం, బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 27**

ఖమ్మం నగరంలో రుచికరమైన హోమ్లీ వంటకాలకు మరో కొత్త చిరునామాగా విస్తార కిచెన్ శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మమతా రోడ్ ట్యాంక్‌బండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ ఆహార కేంద్రం నగర ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఇంటి వంటల భోజనాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మానుకొండ రఘురాం రిబ్బన్ కట్ చేసి విస్తార కిచెన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కుటుంబ సభ్యులందరూ ప్రశాంతంగా వచ్చి రుచికరమైన భోజనం ఆస్వాదించేలా పరిశుభ్రత, నాణ్యత, రుచి ప్రధానంగా ఉండే ఆహార కేంద్రాలు అవసరమని పేర్కొన్నారు. విస్తార కిచెన్ అదే లక్ష్యంతో ముందుకు రావడం ఆనందదాయకమన్నారు. విస్తార కిచెన్‌లో సంప్రదాయ తెలుగు వంటకాలతో పాటు ఇంటి వంటల మాదిరిగా తయారయ్యే హోమ్లీ ఫుడ్‌ను అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన పదార్థాలతో వంటకాలు తయారు చేయడం ఈ కిచెన్ ప్రత్యేకతగా నిర్వాహకులు తెలిపారు. కుటుంబాలు, ఉద్యోగులు, విద్యార్థులు సౌకర్యంగా వచ్చి భోజనం చేయగల వి ఆర్ కే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక వ్యాపారవేత్తలు, ప్రముఖులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమం సందర్భంగా అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేసి విస్తార కిచెన్ అందించే రుచికరమైన వంటకాలను పరిచయం చేశారు. నాణ్యత, రుచి, పరిశుభ్రత అనే మూడు ప్రధాన లక్ష్యాలతో నగర ప్రజలకు ఉత్తమమైన హోమ్లీ భోజనాన్ని అందించాలనే సంకల్పంతో విస్తార కిచెన్ సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.







# ఘనంగా శిశు విహార్ హై స్కూల్ కిడ్స్ కార్నివల్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

## శిశు విహార్ హై స్కూల్ 23 ఏండ్ల సంస్థాపన సందర్భంగా కిడ్స్ కార్నివల్ విజయవంతంగా నిర్వహణ

**పటాన్చెరు/ మన నేషనలిస్ట్ వాయిస్ :**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు స్లాగ్ నేమ్‌తో ప్రసిద్ధి చెందిన పటాన్‌చెరు మండలం కర్దానూర్ గ్రామంలోని శిశు విహార్ హై స్కూల్ చైర్మన్ అనిల్ కె. పిళ్లై, డైరెక్టర్/ప్రిన్సిపల్ ఆర్. బీనా పిళ్లై ఆధ్వర్యంలో 202526 విద్యా సంవత్సరానికి సంబంధించి ఘనంగా 'కిడ్స్ కార్నివల్' నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల స్థాపించి 23 సంవత్సరాలు పూర్తయిన కీలక మైలురాయిని కూడా ఉత్సాహంగా జరుపుకున్నారు.ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా జ్యోతి ప్రజ్వలన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నార్కట్‌పల్లి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మండల ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, కర్దానూర్ ఉప సర్పంచ్ వడ్డే కుమార్ హాజరై కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. గ్రామ స్థాయిలో విద్యాభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అద్భుతంగా ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలు, పాటలు, నాటికలతో తమ ప్రతిభను చక్కగా ప్రదర్శించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని ముఖ్య అతిథులు అభిప్రాయ పడ్డారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన వారు, వారు భవిష్యత్తులో దేశానికి గౌరవం తీసుకురానున్నారని భరోసా కలిగించారు.స్కూల్ స్థాపకులు సిబ్బంది, తల్లిదండ్రులకు ధన్యవాదాలు పాఠశాల చైర్మన్ అనిల్ కె. పిళ్లై, డైరెక్టర్/ప్రిన్సిపల్ ఆర్. బీనా పిళ్లై స్కూల్ స్థాపించి 23 ఏండ్ల ఘనత సందర్భంగా ఇంతటి మంచి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి సంతోషంగా సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.స్థానిక నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హాజరు ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్, కర్దానూర్ ఉప సర్పంచ్ వడ్డే కుమార్, స్థానిక వార్డు మెంబర్ దేవేందర్ రెడ్డితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిసింది.





# వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ భూమి పూజ శంకుస్థాపన

## - శంకు పూజకు పాలాభిషేకం - తరలి వచ్చిన భక్తులు

## - మహా అన్నదాన కార్యక్రమం

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 27**

వైరాలో శ్రీ హరిహర అయ్యప్ప క్షేత్రం శాస్త్ర నగర్ శ్రీ జగద్గురు క్షేత్రం నందు అధునాతన అంగులతో నూతనంగా నిర్మించే వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు ముందుగా హోమం గణపతి పూజలు చేశారు 11. 34 నిమిషాలకు ముహూర్తానికి దేవాలయం శంకుస్థాపన శ్రీ విశ్వధర్మ క్షేత్ర వ్యవస్థాపకులు గాయత్రి ఉపాసకులు బ్రహ్మశ్రీ వెల్లటూరి ప్రసాదాచారి ప్రతిష్టాచార్య మంత్రో చరణల మధ్య భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు బ్రహ్మం నామ జపంతో ఈ ప్రాంతం మారు మోగింది దీంతో వైరాలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది ఈ ఆలయాన్ని దాతలు కమిటీ సభ్యులు 10 లక్షల రూపాయలతో నిర్మించనున్నారు ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ఆలయ కమిటీ విశేషంగా కృషి చేస్తోంది ముందుగా వేద పండితులు సమక్షంలో 13 మంది ఆలయ ట్రస్ట్ మెంబర్స్ దంపతులు పీఠల మీద కూర్చొని శాస్త్ర యుక్తంగా పూజలు నిర్వహించి శంకు పూజకు పాలాభిషేకం గావించి ప్రతిష్ట చేశారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ దేవాలయం పూజ శంకుస్థాపన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరా మున్సిపల్ నూతన చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, 3 వార్డ్ కౌన్సిలర్ బొర్రా ఉమాదేవి 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత 13 వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు వీరశీశెట్టి సీతారాములు లయన్స్ క్లబ్ కంటి హాస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు సీత దంపతులు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావుకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పొదిలి హరినాథ్ వేముల రత్నాకర్ శ్రీరామనేని రామస్వామి తోటకూర శ్రీకాంత్ పల్లపు కొండలు గంగవరపు కిషన్ రాయి గుమ్మడిదల వెంకట్ నారాయణ మాదినేని దుర్గాప్రసాద్ ఏపూరి రాజారావు హనుమాయమ్మ వాసిరెడ్డి ఇంద్రాణి చైర్మన్ రుద్రాక్ష ల నరసింహా చారి ప్రధాన కార్యదర్శి బండారు అనంత చారి కోశాధికారి తూమాటి వీర బ్రహ్మాచారి ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు తూమాటి శ్రీరాములు రంగు శ్రీనివాసరావు సజ్జన పర్వతా చారి సంయుక్త కార్యదర్శి నాగేశ్వరరావు రంగురూపాచారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ తాటికొండ నాగేశ్వరరావు సంబోజు శోభనాచారి ఎలగందుల రమణాచారి బండారు నరసింహా చారి పురిమల విశ్వనాథ్ వేద పాఠశాల పండితులు దుర్భాకుల కుమార్ శర్మ అవధాని రాధిక కామేశ్వరి





మరియు నిర్మాణ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి రాజేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన బాక్సింగ్ విజేత ఆయేషా

**లికూకట్పల్లి మన నేషనలిస్ట్ వాయిస్**

డివిజన్‌కు చెందిన ఆయేషా ఇటీవల మహబూబ్ నగర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొని స్వర్ణ, రజత పతకాలు సాధించి విజేతగా నిలిచింది.తన భవిష్యత్ క్రీడా ప్రస్థానానికి సహాయసహకారాలు అందిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఈరోజు ఆమె మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆయేషాను హృదయపూర్వకంగా అభినందిస్తూ, క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల, నియమం ఉంటే జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించగలవని ప్రోత్సహించారు. భవిష్యత్తులో ఆమెకు అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురేందర్ రెడ్డి,రమేష్,శివరంజని, రూప,మధు,పష్యం శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి,అనిల్ ఆయేషా కుటుంబ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# సూరారం పాఠశాలలో విద్యార్థుల స్వయం పరిపాలన - ఉపాధ్యాయులుగా మారిన చిన్నారు

**మన నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట ఫిబ్రవరి 27 శుక్రవారం**

చిన్న శంకరం పేట మండల పరిధిలోని సూరారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఒకరోజు ఉపాధ్యాయులుగా అధికారులుగా మారి పాఠశాల బాధ్యతలను ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులలో నాయకత్వం లక్షణాలు పెంపునకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదాప టతయని. పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు.మండల విద్యాధికారిగా బి వంశీ ,జిల్లా విద్యాధికారిగా ఆర్ శివ, అడిషనల్ కలెక్టర్గా పి వైష్ణవి ,జిల్లా కలెక్టర్గా ఆర్ నవనీత, ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకొని తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం సాయి రెడ్డి, పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు తగిన సూచనలు అందజేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు బోధనలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు మెరుగునకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామని ఉపాధ్యాయ బృందం తెలియజేశారు.



# బాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి.

అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.

మద్యం సేవించి డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, ఓవర్ స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ కు పాల్పడితే కఠిన చర్యలు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**మన నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27**



రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్స్ సహకారంతో మండల పరిధిలోని వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శిబిరాన్ని ప్రారంభించి,అవసరమైన డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు,మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూడ్రైవర్ల భద్రతే ప్రజల భద్రతని,ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని,ప్రతి వాహనాదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్పష్టమైన చూపు లేకపోవడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,ద్విచక్ర వాహనం నడిపే సందర్భాల్లో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు అలసటగా ఉన్నప్పుడు వాహనాన్ని పక్కన ఆపి విశ్రాంతి తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అన్ని మండల కేంద్రాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఎస్పీ అశ్విని హాస్పిటల్ యాజమాన్యానికి,డాక్టర్ అభినెయ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, సిబ్బంది వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

## పసిపాప మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలి

కొల్లాపూర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జేఏసీ కమిటీ

**కొల్లాపూర్ నియోజక వర్గం మన నేషనలిస్ట్ వాయిస్**





కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో కుమ్మెర జాతరలో మరణించిన పసిపాప కుటుంబానికి అండగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. పసిపాప మృతికి కారణమైన 8 మంది నిందితులను కఠినంగా శిక్షించాల్సి ఉండగా అందులో కేవలం నలుగురిని మాత్రమే అరెస్టు మిగతా నలుగురు పరారీలో ఉన్నారని వారిని పట్టుకోవడంలో ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం విఫలమైందని అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలంటే నిందితులకు కఠినమైన శిక్షలు పడాలని నిందితులపై మర్డర్ కేస్ పెట్టాలని వారు డిమాండ్ చేశారు. నిందితులకు శిక్ష పడేంత వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రావు వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు బోరెల్లి సంగమయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పుట్టపాక రాము, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు మంద నరసింహా, బీసీ నాయకుడు చందన్ గౌడ్, మేకల రాముడు, కలమంద శేఖర్, బీఎస్పీ నాయకుడు బి. దాస్, దళిత దండు నాయకులు మల్లెల వెంకటస్వామి, కోళ్ల బాలస్వామి, చాకలి రవి, కృష్ణయ్య గౌడ్, బంకల మూర్తి, కేశపాక మహేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు శీలం కురుమయ్య, శీలం వెంకటేష్, పసుపుల కురుమయ్య, పగిడాల బాలకృష్ణ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరింది
## మున్సిపల్ చైర్మన్‌గా నూగిళ్ల మల్లయ్య బాధ్యతలు స్వీకరణ

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 27 (మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి మరో ముఖ్యమైన మైలురాయి నమోదైంది. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్‌గా నూగిళ్ల మల్లయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యే విజయరమణ రావును మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ మరియు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సభలో మాట్లాడిన ఎమ్మెల్యే పట్టణ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నూగిళ్ల మల్లయ్య పట్టణ ప్రజల ఆశలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తానని తెలిపారు. ప్రతి వార్డులో స్వయంగా పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల మధ్య ఉంటేనే వ్యవస్థ బలోపేతం అవుతుందని, కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కౌన్సిలర్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, వార్డుల అభివృద్ధే పట్టణ ప్రగతికి పునాది అని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిదీపాలు, కాలువలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపడానికి సమష్టి కృషి అవసరమని తెలిపారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన 36వ వార్డు కౌన్సిలర్ ముస్కాన్ నాజ్ నయ్యర్‌ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. నూతన పాలకవర్గం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## "ఆర్ అండ్ బి" అధికారుల నిర్లక్ష్యం వల్లనే రోడ్డు ప్రమాదాలు

బారాస నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు డీకే మాదిగ

**కొల్లాపూర్ నియోజక వర్గం మన నేషనలిస్ట్ వాయిస్**



కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రతి మండల కేంద్రాలలోని ప్రతి గ్రామాల్లో టర్నింగ్ పాయింట్లలో, హెచ్చరిక సూచనలతో బోర్డులు లేకనే కొల్లాపూర్ మండల కేంద్రంలో గాని, మరి వివిధ మండలాలకు సంబంధించిన గ్రామాల్లో గాని టూవీలర్స్ మరియు ఫోర్ వీలర్స్ వెహికల్ మీద వచ్చే వారిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి. ఈ ప్రమాదాలకు ఆర్ అండ్ బి అధికారులు నైతిక బాధ్యత వహించాలని డీకే మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఏది ఏమైనా ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య కారణంగానే ఈ ప్రమాదాలు జరుగుతున్నందుకు, ఇప్పటికైనా అధికారులు మేల్కొని, పుణ్యక్షేత్రాలకు వెళ్లే రహదారులు అనగా సోమశిల, సింగోటం, మరి ఈదమ్మ జాతరకు వెళ్లి రహదారుల వెంట ఉండే, టర్నింగ్ పాయింట్లలో హెచ్చరికలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేసి మళ్లీ ప్రమాదాలు పునరావతం కాకుండా చూసుకునే నైతిక బాధ్యత ఆర్ అండ్ బి అధికారులపై ఉందని, డీకే మాదిగ సూచించారు. అయితే వాస్తవంగా కొల్లాపూర్ టౌన్ పరిధిలో గాని, మండల పరిధిలో గాని, గ్రామాల పరిధిలో గాని, పెళ్లిళ్లకు, పేరంటాలకు, చావులకు, పుట్టినరోజులకు, పెద్ద పెద్ద ఫ్లెక్సీలు రోడ్లమీద పెట్టుకోవడానికి, అనుమతులిస్తున్న, వారిపై కఠిన చర్య తీసుకోవాలని డికే మాదిగ అధికారులకు విజ్ఞప్తి చేశారు. చావుకు కారణం అవుతున్న హెచ్చరిక బోర్డులు లేనందుకు, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి! కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రతి టర్నింగ్ పాయింట్ల లో హెచ్చరికతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ "ఆర్ అండ్ బి అధికారులను" ఒక ప్రకటనలో కోరడం జరిగింది. డికే మాదిగ బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లాపూర్ నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్.

## క్రీడల్లో యువత తమ శక్తి సామార్థ్యాలతో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాలనారాయణరావుపేటలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 27.**

పాల్వంచ నేటి యువత క్రీడల్లో తమ శక్తి సామార్థ్యాలతో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని నారాయణరావుపేటలో యర్రపోతు పుల్లయ్య మెమోరియల్ కప్, సంతోష్ కుమార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచ, ములకలపల్లి, బూర్గంపాడు, లక్ష్మీదేవిపల్లి(కొత్తగూడెం) మండలాల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు ఈ పోటీలను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ, క్రీడలపై ఆసక్తి కనబరచాలన్నారు. ప్రస్తుత సమాజంలో చదువు తో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు పేట ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు, ఉప సర్పంచ్ యర్రపోతు సంతోష్ కుమార్, నాగారం దంతేలబోర ఎస్సీ కాలనీల సర్పంచ్ లలు స్వప్న, వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు జాలె జానకి రెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, వై. వెంకటేశ్వరరావు ( వై. వి), మెంటెం రాము, పి. పవన్ కళ్యాణ్, లక్ష్మి నారాయణ, నారాయణరావు పేట పంచాయితీ బోర్డు సభ్యులు పీ.వెంకన్న, మా. అక్షర కి. రంజిత్, గ్. హుస్సేన్, కిరణ్, వెంకటేశ్వర్లు, ప్రేమ్ చంద్, క్రీడాకారులు పాల్గొన్నారు.





## అంజన్న సన్నిధిలో పుట్టినరోజు వేడుకలు

**వెల్గటూర్ ఫిబ్రవరి27 మన నేషనలిస్ట్ వాయిస్**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో ఛైర్మెన్,మద్దుల గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎండపల్లి మండలం నుండి పలు గ్రామాల సర్పంచ్ లు గోపాల్ రెడ్డి పేరుతో కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఆయనపై ఉండాలని వారు ఇంకా ఎంతో ప్రజా సేవ చేసే అదృష్టాన్ని అవకాశాన్ని వారికి అందివ్వాలని కోరుతూ స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజారాంపల్లి గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్,కందికట్ల అమృత రాజేష్,పడిదం లావణ్య మొగిలి, గొల్లపల్లి మల్లేశం, జీరెడ్డీ మహేందర్ రెడ్డి,బెడ్డల ప్రవీణ్,దర్శనాల నరేష్,కోడిపెల్లి కొమురమ్మ, శ్రీనివాస్,బాలసాని శారద మల్లేశం,ఆవుల మమత తిరుపతి, భాస్కర్, సింగిరెడ్డి లింగారెడ్డి మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు , పాల్గొన్నారు.



## డిసిసి ల శిక్షణ శిబిరంలో ముఖ్యఅతిథిగాపాల్గొన్నకొప్పుల రాజు

**జన్నారం 27 ఫిబ్రవరి (మన నేషనలిస్ట్ వాయిస్)**

వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్ లో నిర్వహిస్తున్న పది రోజుల పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డిసిసిల శిక్షణ శిబిరం లో ఏఐసీసీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల కోఆర్డినేటర్ మరియు ఝార్ఖండ్ రాష్ట్ర ఇంచార్జ్ కొప్పుల రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిబిరంలో ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ రాజుతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ నిర్మాణాత్మక బలోపేతం, కేడర్ శక్తివంతం, డిసిసిల చురుకుదనం పెంపు వంటి అంశాలపై వివరంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి మరింత బలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కట్టుబడి పని చేయాలని కొప్పుల రాజు పిలుపునిచ్చారు.





## జెర్సీలు వితరణ చేసిన కాంగ్రెస్ నాయకులు మేరుగు నరేష్ గౌడ్

**వెల్గటూర్ ఫిబ్రవరి27 మన నేషనలిస్ట్ వాయిస్**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు విశేష స్పందన లభిస్తుంది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేరుగు నరేష్ గౌడ్ టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు దగ్గరుండి పర్యవేక్షిస్తూ సహాయసహకారాలు అందిస్తున్నారు. మద్దుల గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా జెర్సీల వితరణ కార్యక్రమానికి మేరుగు నరేష్ గౌడ్ శుక్రవారం శ్రీకారశీ చుట్టారు. మండలశీలోని రాజక్కపల్లి క్రికెట్ టీమ్ సభ్యులకు రూ. 5000 విలువగల జెర్సీలను ఆయన క్రికెట్ టీమ్ సభ్యులకు అందించారు. ఆటలో గెలుపు ఓటములు సహజమనీ, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించేందుకు క్రీడాకారులు దృఢంగా ఉండాలనీ సూచించారు. యువత చరవాణిల వాడకం తగ్గించేందుకు,వారిలో ఉన్నా క్రీడా ప్రతిభా నైపుణ్యాలను వెలికి తీసేందుకే ఈ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసినట్లు మేరుగు నరేష్ గౌడ్ తెలిపారు. ఆద్యంతం ఉత్కాంఠగా కొనసాకే ఈ టోర్నమెంట్ కు గ్రామ సర్పంచ్ బండమీది కవితగోపి, క్రీడాభిమాని బండారి రాజేందర్ సహాయ సహకారలతో ముందుకు కొనసాగుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సంతోష్, గోపతి నరేష్,వడుకాపురం రాజు,షాగాని శ్రీనివాస్ ప్రశాంత్, పత్తిపాక మనోహర్,పత్తిపాక సురేష్,దోరిశెట్టి సురేష్,పోతురాజుల శేఖర్,పోతురాజుల ప్రశాంత్,లాసెట్టి మహేష్,శేఖర్,శ్రీకాంత్,రాజు,శ్రీకాంత్,తిరుపతి ,అజయ్ ,సంజీవ్ క్రికెట్ టీమ్ సభ్యులు, క్రికెట్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# 98 జి.ఓ శ్రీశైలం నిర్వాసితుల సమావేశం పెబ్బేర్

**చిన్నంబావి మండలం మన నేషనలిస్ట్ వాయిస్**

శ్రీశైలం నిర్వాసితులకు సంబంధించిన విషయమై పెబ్బేర్ లో నిర్వహించిన అత్యవసర సమావేశంలో నిర్వాసితులు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యమాలు గానీ, రిలే నిరాహార దీక్షలు గానీ తాత్కాలికంగా కొంత సమయం తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. ప్రభుత్వం వద్ద నిర్వాసితుల సమస్యపై సానుకూల స్పందన ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాసితుల సంఘం సభ్యులు డాగోజీ రావు, శ్రీనివాసులు, సుధాకర్, రంగస్వామి, తదితర నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి జట్రపోల్ నిండు బహిరంగ సభలో నిర్వాసితులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు కోరారు. అలాగే మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కూడా నిర్వాసితుల సమస్యలపై సానుకూలంగా ఉన్నారని సమావేశంలో వెల్లడించారు. అందువల్ల సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు కొంత సమయం కేటాయించాలని సమావేశం అభిప్రాయపడింది. రాబోయే రెండు మూడు రోజుల్లో మంత్రివర్యులను కలిసి నిర్వాసితుల ఉద్యోగాలు తదితర అంశాలపై చర్చించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈరోజు జరిగిన సమావేశంలో ఇదే తుది నిర్ణయంగా నిర్వాసితులు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలోనీ హనుమాన్ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**నంగునూర్ మన నేషనలిస్ట్ వాయిస్**

వెంకటాపూర్ గ్రామం మొదటి నుంచి కూడా చాలా మంచి గ్రామం ఇక్కడ అందరు రైతులు మహిళలు చాలా అద్భుతంగా రైతు సోదరులు మహిళా రైతులు అందరు కూడా ఎంతో కష్టపడి బ్రహ్మాండమైన పంటలు పండిస్తూ ఆదర్శంగా మండలంగా సిద్దిపేట నియోజకవర్గానికే మా వెంకటాపూర్ గ్రామం ఎంతో ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అన్నారు. వెంకటాపూర్ గ్రామం నుంచి హైదరాబాద్ కు లారీలలో కూరగాయలు పంపిస్తూ ఉంటారని సంతోషం వ్యక్తం చేశారు... సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపుర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ ప్రథమ వార్షికోత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. ఈ మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంత మంచి దేవాలయాన్ని నిర్మించడం చాలా సంతోషంగా ఉందని, అయితే ఆ రోజుల్లో ఈ దేవాలయానికి తాను కూడా ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని చెప్పారు. ఆనాడు ఆర్థిక సహాయం అందించారని నేడు మా అక్క చెల్లెలు ఆంజనేయస్వామికి కిరీటాన్ని చేయించాలని తనను అడగడం జరిగిందని అన్నారు. అక్క చెల్లెళ్ల కోరిక మేరకు వచ్చే ద్వితీయ వార్షికోత్సవం వరకు ఆంజనేయస్వామికి కిరీటాన్ని చేయించి ఇస్తానని హామీ ఇచ్చారు. వెంకటాపుర్ గ్రామం లాగే మంచి పంటలు పండించి ఆర్థికంగా ఎదుగాలని ఏ ఊరికి వెళ్లిన చెబుతుంటానని గుర్తు చేశారు. స్వామి దయతో ఇంకా రైతులు మంచిగా ఉండాలని ప్రజలు బాగుండాలని పిల్లలకు మంచి చదువు రావాలని ఆ ఆంజనేయ స్వామి వారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. గతంలో వెంకటాపూర్ లో కొన్ని భూములు మురంబాద్ పేరు మీద ఉండేవి అని, గత బీఆర్ఎస్ పాలనలో రైతుబంధు ప్రారంభ దశలో సుమారు 500 ఎకరాలకు రైతు బంధు పడలేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందని గుర్తు చేశారు. మురంబాద్ అనే గ్రామం పేరు ఎక్కడా కూడా ఆన్ లైన్ కాలేదని, రైతులకు పాస్ బుక్కులు కూడా లేకపోవడంతో రైతు బంధుకు ఆటంకం ఏర్పడిందని తెలిపారు. ఆ సమయంలో తాను ఒక ఏడాది కష్టపడి ఆ భూములన్నీ ఆన్లైన్ చేయించి రైతులకు రైతు బంధు అందేలా కృషి చేశానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రతినిధులు సర్పంచులు నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వార్డు ప్రజల రుణం తీర్చుకోలేనిది!

**- మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ**

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-27 మన నేషనలిస్ట్ వాయిస్**

వార్డు ప్రజల రుణం తీర్చలేనిదని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక నాలుగవ వార్డులో వార్డు కౌన్సిలర్ గా ఘనవిజయం సాధించిన సందర్భంగా వార్డు లోని మహిళ లందరినీ స్థానిక వార్డు మాజీ జెడ్పిటిసి ఆయిల రమేష్, నాయకులు పేగడ పరశుషరాము లు తో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దివంగత బిరుదు రాజమల్లు తనయుడిగా తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉండి మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు అందరి ఆమోదంతో ఎన్నికయ్యానని ప్రజల రుణం తీర్చుకోలేనిదని మున్సిపల్ తో పాటు వార్డులో ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని వార్డు తోపాటు మున్సిపల్ లో ఎమ్మెల్యే సహకారంతో నిధులు వెచ్చించి అభివృద్ధి చేపడుతానన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వార్డు మహిళల తోపాటు పలువురు పాల్గొన్నారు..



# ఎన్.పి.ఆర్.డి ఆవిర్భావ దినోత్సవ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

## వనం ఉపేందర్ ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యదర్శి

**మన నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఫిబ్రవరి 27**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి, కక్కిరేణి గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ జరిగింది.వికలాంగుల పెన్షన్ పెంపు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధుల కేటాయింపులు పెంపు కోసం ఉద్యమాలు ఉదృతం చేస్తామని ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, హక్కుల సాధన లక్ష్యాలతో 2010 ఫిబ్రవరి 21,22 తేదీల్లో ఎన్ పి ఆర్ డి ఏర్పడిందని అన్నారు. 2026 ఫిబ్రవరి 21-28 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘం ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు వికలాంగుల హక్కులను పరిరక్షణ కోసం పోరాడుతూనే, చట్టాలు, సంక్షేమ పథకాల అమలు కోసం. పోరాటాలు చేస్తుందని అన్నారు.దేశ వ్యాప్తంగా వికలాంగులకు చట్టబద్ధంగా రావాల్సిన హక్కులను సాధించడానికి వికలాంగులను ఐక్యం చేస్తుందని అన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగుల చట్టాలు, హక్కులను కాలరాస్తుందని అన్నారు. వికలాంగుల కోసం దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్, 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం వంటి వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో వికలాంగులకు అమలు అవుతున్న రిజర్వేషన్స్ ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందని అన్నారు.15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిలో 15 శాతం మంది పని చేయడంలో అడ్డంకులు ఎదురుకుంటున్నారని అన్నారు.వైకాల్యం కలిగిన పిల్లలు 90 శాతం మంది పాఠశాలలకు హాజరు కావడం లేదని యునేస్కో పేర్కొన్నదని అన్నారు. ఐ ఎల్ ఓ లెక్కల ప్రకారం 386 మిలియన్స్ మంది కార్మికులు ఎదో ఒక రకమైన వైకాల్యం కలిగి ఉన్నారని అన్నారు.నిరుద్యోగ వికలాంగులలో మూడింట రెండోంతుల మంది పని చేయాలనుకుంటున్నా పని దొరకడం లేదని అన్నారు. జనాభాలో నాలుగింట ఒక్కవంతు మంది గాయాలు, హింస కారణంగా వైకాల్యం సంభవిస్తుందని డబ్ల్యూ హెచ్ ఓ పేర్కొన్నదని అన్నారు. వికలాంగుల సంక్షేమానికి అమలు అవుతున్న పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల కోత విధిస్తుందని అన్నారు. 2026-27 వార్షిక బడ్జెట్లో కేవలం 1669.72 కోట్లు మాత్రమే కేటాయించిందని అన్నారు. నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం వలన వికలాంగుల చట్టాలు అమలు ప్రశ్నరతకంగా మారుతుందని అన్నారు.2012 నుండి ఇందిరా గాంధీ జాతీయ పెన్షన్ పథకానికి నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న యాక్సెసబుల ఇండియా క్యాంపెయిన్ మోడీ ప్రచారం కోసం తప్ప వికలాంగుల కోసం కాదని అన్నారు.95 శాతం ప్రభుత్వ కార్యాలయులు వికలాంగులు వినియోగించుకునేందుకు అనువుగా లేవని అన్నారు. సామూహిక ప్రాంతాలు వికలాంగులకు అందకుండా పోతుంటే కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 49.5 శాతం మందికి ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు.యు డి ఐ డి కార్డ్స్ జారీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు.క్రీడలలో వికలాంగులను భాగస్వామ్యం చేయడానికి వికలాంగుల కోసం ప్రత్యేక



క్రీడా పాలసి ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంస్థల్లో వికలాంగ ఉద్యోగుల పట్ల వివక్షత కొనసాగుతుందని అన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్స్ అమలు కావడం లేదని అన్నారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్స్ అమలు చేయడానికి చట్టం చేయాలని డిమాండ్ చేశారు.దేశ వ్యాప్తంగా 2016 ఆర్ పి డబ్ల్యూడి చట్టం సాధనతో పాటు పెన్షన్ పెంపు కోసం పోరాడి సాధించిందని అన్నారు. రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 26 నెలలు అవుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. పెన్షన్ పెంచకుండా వికలాంగులను మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎంపిక అయిన లబ్ధిదారులకు పరికరాలు వెంటనే పంపిణి చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగులపై దాడులు, దౌర్జన్యాలు, మహిళా వికలాంగులపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు పెరిగిపోతున్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని అన్నారు.బడ్జెట్లో నిధుల కేటాయింపులు పెంచాలని, వికలాంగుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంనిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు, గృహ లక్ష్మి, వివాహ ప్రోత్సాహకం, సంక్షేమ పథకాల్లో 5 శాతం రిజర్వేషన్స్ కోసం పోరాడి సాధించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి జిల్లా నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులు వేముల సైదులు రామన్నపేట మండల ఉపాధ్యక్షులు పున్న శ్రీధర్, జనంపల్లి గ్రామ అధ్యక్షులు మేడబోయిన రమేష్,కార్యదర్శి మేడబోయిన బిక్షం, నడిగోటి సత్తయ్య, సుంకి వెంకటేశం, ఎర్రబోయిన వెంకటేశం, నోముల నరసింహ, పండుగ రాములు, పండుగ లింగయ్య, కక్కిరేణి అధ్యక్షురాలు కన్నబోయిన మంగమ్మ, కార్యదర్శి సీల్ల రమాదేవి, కన్నబోయిన బిక్షమయ్య, శిల్లా గంగాధర్, గూడపూర్ రాములమ్మ, జ్యోతి, కోట మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి లో ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు

**చిన్నంబావి మండలం మన నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రభుత్వ వసతి గృహాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాశ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అధికారులు, ఉపాధ్యాయులు, వార్డెన్లు, మాట్లాడుతూ వార్షిక పరీక్షలలో విజయం సాధించాలంటే ఈ తక్కువ సమయంలో ఎలా చదవాలో మెలకువలు సంబంధిత సబ్జెక్టు నిపుణులైన ఉపాధ్యాయులు విద్యార్థులందరికి అర్థం అయ్యే సులభ శైలిలో క్లుప్తంగా వివరించి చెప్పారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులందరు ఇక్కడ ఉపాధ్యాయులు చెప్పే అన్ని విషయాలు ఆకలింపు చేసుకుని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి వార్షిక పరీక్షలలో నూటికి నూరు శాతం మంచి ర్యాంకు తో విజయం సాధించి మన అధికారులకు, మన జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి రాంజీ రావు, సహాయ ఎస్సీ అభివృద్ధి అధికారిని శ్వేత, కొప్పునూర్ వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి ఆకాంక్షిచారు. చదుకుంటేనే మన భవిష్యత్తులో అన్నిరంగాలలో బాగుపడతామని సూచించారు. మొదట జిల్లా జాయింట్ కలెక్టర్ యాదయ్య జ్యోతి ప్రజ్వలాన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మూడు డిపార్ట్మెంట్ వసతి గృహ సంక్షేమ అధికారులు, విద్యార్థులు, వర్కర్స్, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి రాంజీరావు, సహాయ అభివృద్ధి అధికారిని శ్వేత, కొప్పునూర్ ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎండీ ముజాహిద్ ఖాన్, ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారులు సత్యనారాయణ యాదవ్, లక్ష్మి నారాయణ, కిరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నరసింహుల పేట మండల కేంద్రంలో ఎంపీపీ ఎస్ పాఠశాల నందు విద్యార్థులే ఉపాధ్యాయులు అయి ఒకరోజు పాటలు బోధించి చాలా ఆనందాన్ని పొందినారు ఒకరోజు విద్యార్థులు ఉపాధ్యాయులకు వివరించడంలో రోజు ఉపాధ్యాయులు పడే బాధలను మాకు అర్థమైందని అందుకు మా సార్లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఇలా ఉపాధ్యాయులుగా వివరించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థినులు తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం గా తన్మై ఎంఈఓ గా సాత్విక డీఈవోగా సాగర్ టీచర్స్ సునీత అమూల్య తరుణ్ గా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు




## రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా చెక్కు అందజేత

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 27.**

భద్రాచలం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయిన భద్రాచలం పట్టణానికి చెందిన లక్కోజు ప్రసాద్‌కు వసుధ ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు.లక్కోజు ప్రసాద్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఆయన కు కుటుంబ సభ్యులు ఎవరూ లేని నేపథ్యంలో మిత్రులు వసుధ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాసరాజును సంప్రదించారు. వెంటనే స్పందించిన వసుధ ఫౌండేషన్ తరఫున రూ.7,000 ఆర్థిక సాయంగా చెక్కును భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా బాధితుడి మిత్రుడు రాజుకు అందజేశారు.అనంతరం భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని చాటుతాయని అన్నారు. అవసరమైన సమయంలో ముందుకు వచ్చే దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ, కుటుంబ అండదండలు లేని లక్కోజు ప్రసాద్‌కు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. చికిత్స ఖర్చులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మరింత సహాయం అవసరమని పేర్కొన్నారు. దాతలు తన ఫోన్ పే నంబర్ 9989549634 ద్వారా సహాయం అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## బుల్లెట్ బండి సాంగ్ చిత్రీకరణ

**మన నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట ఫిబ్రవరి 27**

శివాని ప్రొడక్షన్ బ్యానర్లో శివాని ప్రొడ్యూసర్ గా బుల్లెట్ బండి సాంగ్ లఘు చిత్రం చిత్రీకరణ చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామంలో పరిసర ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సాంగ్ చిత్రీకరణలో హీరోయిన్ శివాని, హీరో సంతోష్, యాక్టర్స్ అలీ గడ్డం మహిపాల్, సుమిత్ర, అంజి రెడ్డీ, మాదవి, ఇతర నటి నటులు షూటింగ్లో పాల్గొనడం జరిగింది. కెమెరా మెన్ మను, కొరియోగ్రాఫర్& డైరెక్టర్ అరవింద్, దర్శకత్వ పరిరక్షణ అభినంద, మేకప్ దుర్గ ప్రొడక్షన్ మేనేజర్ గారా వినోద్ కుమార్, ఇతర టెక్నీషియన్ పాల్గొనడం జరిగింది.



# బంజారాల అభ్యున్నతికి బిజెపి పాటుపడుతుంది

- సనాతన ధర్మ రక్షకుడు సేవాలాల్ మహారాజ్ - మతమార్పిడి ప్రయత్నాలను తిప్పి కొట్టాలి.

- లవ్ జిహాదీ చర్యలను హిందూ యువత అడ్డుకోవాలి - సేవాలాల్ జయంతి వేడుకల్లో బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ మన నేషనలిస్ట్ వాయిస్**

సనాతన ధర్మ రక్షకుడిగా.. హిందు సమాజానికి ఆరాధ్య దైవంగా.. శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అన్ని తరాలకు ఆదర్శనీయుడని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్లో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.బిజెపి సిద్ధాంతాలు సేవాలాల్ మహారాజ్ ఆలోచనలు ఒకే విధంగా ఉండేవని.. ఆయన సనాతన ధర్మాన్ని రక్షించిన తీరు ఆదర్శనీయమని సంజయ్ అన్నారు. తను పాదయాత్ర సమయంలో గిరిజన తండాల్లో ఎక్కువగా పర్యటించానని వారి కష్ట సుఖాలు తనకు తెలుసన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు బంజారాల అభ్యున్నతికి పాటుపడుతుందని చెప్పారు. మహారాష్ట్రలో సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనూ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు బడ్జెట్ అందించిన ఘనత తమ ప్రభుత్వానిదని కొనియాడారు. ఎస్సీ కమిషన్ ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా గిరిజనులకు అందిస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ హయంలో తండాలను పంచాయతీలుగా మాత్రమే చేసి వదిలి పెట్టారని మౌలిక వసతులను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గిరిజన తండాల్లో బోర్లు వేయిస్తూ తాగునీటి సమస్యను మౌలిక వసతుల్ని కల్పించాననే విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుతం బంజారా సమాజం జాగృతం కావలసిన సమయం ఆసన్నమైందని బండి సంజయ్ కోరారు. కొందరు మతమార్పిడి కి ప్రయత్నాలు చేస్తున్నారని వారి ప్రయత్నాన్ని ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలని సూచించారు.ఏ మతంలో పుట్టాలనేది దైవ నిర్ణయం అని ఆ దైవ నిర్ణయాన్ని ధిక్కరించిన వారి కి దేవుడు తగిన శిక్ష వేస్తాడన్నారు. మతం మారే వాళ్లను దేవుడు సహించడన్నారు.లవ్ జిహాది కేసులు ఇటీవల చాలా పెరుగుతున్నాయని ఇదంతా ఒక వర్గం వాళ్ళు ప్రణాళిక ప్రకారం చేస్తున్న కుట్ర అని ఆరోపించారు.హిందూ సమాజంలోని అమ్మాయిలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. హిందూ యువత జాగ్రతమవ్వాలని.. ఎక్కడికక్కడ లవ్ జిహాదీ చర్యాలను తిప్పి కొట్టాలన్నారు.కేంద్ర హోం శాఖ మంత్రిగా తాను ఈ మాట చెప్పకూడదని..తనకు పదవి కన్నా హిందూ ధర్మ పరిరక్షణ



గొప్పది అన్నారు. హిందువులు కేవలం చదువుకోవడంతోనే సరిపోదని చదువు సంస్కారంతో పాటు సమాజాన్ని కాపాడుకోవాలనే లక్ష్యం ఉండాలన్నారు.బీటెక్, ఎంటెక్ ఉన్నత విద్య చదివిన హిందూ అమ్మాయిలను.. ఆవారాగా రోడ్లపై తిరిగే వాళ్ళు లవ్ పేరిట వేధిస్తూ.. మతం మారుస్తున్న చర్యలను తిప్పికొట్టాలని హిందూ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్ తో పాటు గుగులోతు తిరుపతి నాయక్, భూక్య తిరుపతి నాయక్, రాజు నాయక్, రాందాస్ నాయక్, భీమా సాహెబ్, లావుడియా కిషన్ నాయక్, రాజు నాయక్, శ్రావణ్ నాయక్, ధరావత్, తిరుపతి నాయక్, శ్రీకాంత్ నాయక్, లక్పతి నాయక్, సదానందం నాయక్, రాజన్న నాయక్, రైనా నాయక్, సంతోష్ నాయక్, దస్మి బాయ్, భాస్కర్ నాయక్, బిచ్చు నాయక్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి!!

- మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-27 మన నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలం లో యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి అప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే వారికే ఉద్యోగాలు త్వరగా వస్తాయని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని మంచి విద్యావంతులు కావాలన్నారు. అలాగే గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులు అయ్యారని, ఈసారి కూడా ప్రతి ఒక్క విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టం తోటి చదివి ఉత్తీర్ణులు కావాలని కోరారు. అలాగే చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఇప్పుడు ఉన్న కొద్ది సమయంలో చదువు మీదనే దృష్టి సారించాలని వేరే వాటిపై ఆలోచన ఉండకుండా చూడాలని అలాగే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ ముఖ్య లక్ష్యం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడమే మేము అన్ని విధాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, పతాంజలి యోగ గురువు ఎల్ల మల్లేశం ఫౌండేషన్ సభ్యులు దేవసాని సన్నీప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు యేనేశ్వర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు..



# నంగునూర్ మండలం మైసం పల్లి గ్రామ పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**నంగునూరు మన నేషనలిస్ట్ వాయిస్**

నంగునూర్ మండలం మైసం పల్లి గ్రామం లో జరుగుతున్న శ్రీ పెద్దమ్మ దేవాలయ ఉత్సవాలకు హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు....పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని నిర్మించుకోవాలన్న ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందన్నారు.. ఒకప్పుడు ఊర్లోకి వస్తే నర్మెట్ట నుండి మాది మాకు గ్రామ పంచాయతీ కావాలని అడిగేవారు. అప్పుడు రోడ్లు కూడా మంచిగ ఉండేవి కాదని ఇప్పుడు మైసంపల్లి గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసుకొని గల్లి గల్లికి సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు చేసుకున్నామని చెప్పారు.. ఈ పెద్దమ్మ గుడి కట్టుకుంటాం అని గ్రామ పెద్దలు వస్తే 10 లక్షలు నా వంతుగా ఆనాడు ప్రభుత్వం నుండి మంజూరు చేపించిన , అదే విధంగా గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం కోసం రూ.50 లక్షలు అందజేయడం జరిగిందన్నారు.. ఒకప్పుడు మనది కరువు ప్రాంతం నీళ్లు అసలు ఉండకపోవు.కానీ కాళేశ్వరం వల్ల మన ప్రాంతం కి ఒక కల వచ్చింది ఇవాళ రెండు పంటలకు నీళ్లు అందుతున్నాయి అంటే కెసిఆర్ కట్టిన కాళేశ్వరం తోనే సాధ్యం అవుతుంది.. కెసిఆర్ గారి ఆశీస్సులతో నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ప్రారంభమైంది. నిజంగా నా జన్మ ధన్యమైంది అనిపించింది. మైసంపల్లికి ఎప్పుడూ వచ్చినా బిందెలు అడ్డుపెడుతుండే.. ఇప్పుడు ఎండాకాలంలో కూడా కాలువల్లో నీళ్ళు చూస్తున్నాం. కాళేశ్వరంతో ఒక్క ఎకరాకు నీళ్ళైనా అందుతున్నాయా అని రేవంత్ అంటుండు.. ఆయనను ఏమనాలి? మన మైసంపల్లి లో ఉన్న నీళ్ళని ఏమనాలి. దా మైసం పల్లి కి వచ్చి చూడు రేవంత్ రెడ్డి.. కాళేశ్వరం నీళ్లు పారుతున్నాయ లేద తెలుస్తుంది.. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టుకున్నాం కనకనే 80 వేల ఎకరాల్లో సిద్దిపేటలో పంట పండుతున్నది.. ఆనాడు కరోనా వచ్చినా కెసిఆర్ రైతుబంధు ఆపలేదు. ఇప్పుడు మార్చి వచ్చింది అయినా రైతుబంధు పత్త లేదు.. మొత్తం ఐదు పంటల్లో మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టిండు.సగం రుణమాఫీ అయింది..కేసీఆర్ ఉన్నప్పుడు యూరియా మన ఇంటి దగ్గరికి వచ్చేది. ఇప్పుడు యూరియా కావాలంటే లెక్కలేనన్ని తిప్పులు ఉన్నాయి. కెసిఆర్ గారు స్వయంగా రైతు కాబట్టి ఒక్కొక్కటిగా రైతులను ఆదుకున్నడు రెండేళ్లలో సీన్ రివర్స్ అయిపోయింది.కాంగ్రెస్ వచ్చినాక చేప పిల్లలు వేసుడే బంద్ అయిపోయిందన్నారు.. ఏది సక్కగా లేదు.. బతుకమ్మ చీరలు బంద్ అయినయ్, కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. కల్యాణలక్ష్మి బంద్ అయిపోయింది.కేసీఆర్ ఉన్నప్పుడు ఎంత మంచిగా ఉండే.ప్రజలకు అన్ని విషయాలు అర్థమవుతున్నాయని చెప్పారు..అబద్దాలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు.. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు హరీష్ రావు గారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఏఐటీయూసీ తోనే కార్మిక హక్కులకు రక్షణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 27.**

కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య పాల్గొనగా పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం స్ట్రక్చర్ మీటింగ్ చైర్మన్ స్థాయిలో గుర్తింపు కార్మిక సంఘం గా తమ యూనియన్ చర్చలు జరిపి అనేక హక్కులు సాధించామని తెలిపారు. ట్రేడ్స్మన్ మరియు మైనింగ్ స్టాఫ్ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ అన్ఫిట్ అయితే సర్ఫేస్ లో వారిని జనరల్ మజ్దూర్ లు గా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి వారికి ఆర్థిక నష్టం జరగకుండ వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ అటువంటి టెక్నీషియన్ మరియు మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులకు నేడు సర్ఫేస్ లో కూడా సుటబుల్ జాబ్ ఇప్పించామని తెలిపారు. అందులో భాగంగా అనారోగ్య కారణాల వల్ల వెల్డర్ గా మెడికల్ అన్ఫిట్ అయి జనరల్ మజ్దూర్ గా డిప్రోమోట్ చేయబడి ఏరియా వర్క్ షాప్ లో పని చేస్తున్న జాన్సన్ అనే కార్మికుడి తిరిగి వెల్డర్ గా డెసిగ్నేషన్ ఇప్పించిన ఘనత తమ యూనియన్ సాధించిన విజయమని అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కొరకు తమ యూనియన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని తెలిపారు.అధికారం ఉన్న లేకపోయినా కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించేది ఏఐటీయూసీ ఎర్రజెండానేనని ఆయన అన్నారు. పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ వర్క్ షాప్ లోని పలు సమస్యల మీద మాట్లాడుతూ ఏరియా వర్క్ షాప్ లో క్లర్క్ ల ఖాళీలను భర్తీ చేయాలని, ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని కార్మికులు వడదెబ్బకు గురి కాకుండా మజ్జిగ ప్యాకెట్ లు ఇవ్వాలని, సెక్షన్ లలో కూలర్ లు ఏర్పాటు చేయాలని, తీవ్ర అనారోగ్య కారణాల వల్ల మెడికల్ బోర్డుకు పెట్టుకునే కార్మికులకు సర్వీస్ తో సంబంధం లేకుండా వారిని మెడికల్ బోర్డు కు అనుమతించి కారుణ్య నియామకాల ద్వారా వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర సమస్యల మీద వర్క్ షాప్ డి జి ఎం క్రిస్టోఫర్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన డి జి ఎం క్రిస్టోఫర్ పై అధికారులకు మెమొరాండం పంపించి సమస్యల పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ గుమ్మడి వీరయ్య పిట్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్,గుమ్మడి మురళి, కరుణాకర్, మెంగనిరోషన్,సత్యనారాయణ,సముద్రాల శ్రీనివాస్, జాన్సన్,జి వి ఎల్, శ్రీనివాస్,హరీష్,కళ్యాణ్, కిరణ్ కుమార్, సలిగంటి శ్రీనివాస్,రాజయ్య,బాలరాజు, కస్తూరి రమేష్,సత్యనారాయణ,మెంఘని అశోక్, బొజ్జ వెంకటస్వామి, నరేందర్, టి ఆర్ ఎస్ రాజు,రమేష్,చంద్రశేఖర్, అత్తార్ పాషా,కిరణ్ కుమార్, ఉమా స్పందన, వాసంతిక, భూపతి రమణ, వెంకటేశ్వర్లు, నరేష్, రామ్ ధని,ప్రవీణ్,పరశురాములు, ముజాహిద్దీన్,చంద్రశేఖర్, అశోక్, అయిమోన్స్, గౌస్,మహేష్, రమేష్,కిషన్,జయరాజు, యేసురత్నం,తుమ్మల శ్రీనివాస్, సందు మహేశ్వర రావు, స్వామి, అంకుష్,సురేష్,ఈశ్వర్ రావు,కిరణ్, అజ్గార్ అలీ,బాబాదిన్,జయరాజు, శామ్యూల్ సుధాకర్, రియాజ్, అల్తాఫ్, శ్రీహరి పరశురాములు, కనకయ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# కొత్తగూడెం కార్పొరేషన్‌కు 'పాల్వంచ' పేరు చేర్చాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ పాత వైభవం, ప్రజా ఆకాంక్షల మేరకే ఈ డిమాండ్

'కొత్తగూడెం - పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా నామకరణం చేయాలి

అసెంబ్లీలో తీర్మానం చేసి పేరు మార్చాలని సీఎంకు విన్నపం

కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 27.**




కొత్తగూడెం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పేరును 'కొత్తగూడెం - పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా మార్చాలని కోరుతూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఇటీవల కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలను విలీనం చేసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ నూతన కార్పొరేషన్‌కు కేవలం కొత్తగూడెం పేరు మాత్రమే ఉందని, పాల్వంచ పేరు చేర్చాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని, వారి మనోభావాలను గౌరవిస్తూ పేరు మార్చాలని ఎమ్మెల్యే కోరారు. పాల్వంచకు ఘనమైన చరిత్ర ఉందని, గతంలో ఇది ఒక సంస్థానంగా, ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా విరాజిల్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అటువంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన పాల్వంచ పేరును కార్పొరేషన్‌లో చేర్చడం ద్వారా ఆ ప్రాంత గౌరవాన్ని, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడినట్లవుతుందని కూనంనేని పేర్కొన్నారు. కార్పొరేషన్ పేరు మార్పు విషయంలో పాల్వంచ ప్రజల కోరిక అత్యంత సమంజసమని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరితగతిన 'కొత్తగూడెం-పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా అధికారిక ప్రకటన వెలువడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతూ పంపిన లేఖలో ఆయన వివరించారు.

# నూతన సర్పంచ్ కి సన్మానం

**మన నేషనలిస్ట్ వాయిస్/ చిన్న శంకరంపేట ఫిబ్రవరి 27**

చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చిలుక నాగరాజు ని, శుక్రవారం నిమ్మగల రాములు,కుమారుడు నాగరాజు గ్రామపంచాయతీ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.



# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్2026 ఆవిష్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 27.**

కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్2026 ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మరియు సంఘం అసోసియేట్ అధ్యక్షులు గొట్టిముక్కుల మహేందర్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ నార్త్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఆపరేషనల్ సర్కిల్ కార్యాలయం, లక్ష్మీదేవిపల్లి వద్ద నిర్వహించబడింది.ఈ సందర్భంగా గొట్టిముక్కుల మహేందర్ మాట్లాడుతూ, ఉద్యోగులు సేవాభావంతో విధులు నిర్వర్తిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. పరస్పర సహకారంతో పనిచేసి నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా కృషి చేయాలని సూచించారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలిచే కార్యక్రమాలు చేపట్టి అందరి ప్రశంసలు పొందాలని అన్నారు .జిల్లా అధ్యక్షులు అనంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సంఘం తరపున తోటి ఉద్యోగులు, పేద విద్యార్థులు మరియు ఆర్థికంగా వెనుకబడిన పద్మశాలి కుటుంబాలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా సంఘం ద్వారా అనేక మంది లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. ప్రతి సంవత్సరం ఉత్తమ విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేయడం, అవార్డులు పొందిన ఉత్తమ ఉద్యోగులను సత్కరించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర కార్యాలయం మరియు అన్ని జిల్లా కార్యాలయాల్లో వివాహ సేవా కేంద్రాలు నిర్వహిస్తున్నామని వివరించారు. సభ్యుల సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు .



హైదరాబాద్‌లో సంఘానికి స్వంత కార్యాలయ భవనం ఉండి, సేవా కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, ఆర్గనైజేషనల్ కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు, కోశాధికారి పుట్ట లింగమూర్తి, ఉపాధ్యక్షులు వేముల మురళి, కొండి పద్మజ, సంయుక్త కార్యదర్శి పోరండ్ల శ్రీనివాసరావు, ఈసీ సభ్యులు దిగిదారి రాము, అంకం సంతోష్ తదితరులు మరియు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# కోదండరామ ఫంక్షన్ హాలులో నూతన బోర్ వెల్ శంకుస్థాపన - సర్పంచ్ శాంతి కిషన్ నాయక్

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 27.**

బయ్యారం గ్రామపంచాయతీలో శ్రీ కోదండరామ ఫంక్షన్ హాల్ నందు నూతనంగా బోర్ వెల్ కు శంకుస్థాపన చేసినట్లు బయ్యారం సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ తెలిపారు.కోదండరామ ఫంక్షన్ హాల్ నందు నీటి సమస్యను పరిష్కరించుట కొరకు రామాలయ కమిటీ సూచనల మేరకు బోర్ వెల్ కార్యక్రమం సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ డా,గాదే కృష్ణారెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు,వై ఎస్ రెడ్డి, నంబూరి మధు,చల్లగుండ్ల వెంకట నారాయణ,ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,వార్డు సభ్యులు,పెద్దినేని శాంత, వెంకటేశ్వరరావు,బానోత్ సునీత, ప్రమోద్ రెడ్డి,బానోత్ అజయ్,బందెల కళింగ రెడ్డి,జిల్లా కార్యాదర్శి వీరారెడ్డి,నాయిని శ్రీనివాస్ రెడ్డి, పగడాల శ్రీనివాస్,తాటి జనార్ధన్, నందగిరి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# మతం ఏదైనా మార్గం మానవత్వమే!!

## - మూడవ వార్డ్ కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-27 మన నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న మూడో వార్డ్ బిజెపి కౌన్సిలర్ కందునూరి సమత కుమార్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు అంటే పదవిలో కూర్చోవడం కాదు అందరి హృదయాల్లో చోటు సంపాదించుకోవడమని అన్నారు. మతసామరస్యానికి సంకేతం రంజాన్ పండుగ అని, రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ఆధ్యాత్మిక శుద్ధికి, సహనానికి, సేవా భావానికి ప్రతిక, అని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు కౌన్సిలర్ కందునూరి సమత కుమారులకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మత పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..





## ప్రకృతితో మమేకమై జీవించాలి రచయిత జయరాజ్

**ఇబ్రహీంపట్నం, 27 ఫిబ్రవరి మన నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ప్రముఖ తెలంగాణ సాహిత్య రచయిత జయరాజ్ తలపెట్టిన ప్రకృతి వైజ్ఞానిక యాత్రలో భాగంగా ఈరోజు సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజలు ప్రకృతికి దగ్గరగా ఉండాలని, ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంచడమేనని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ. ప్రకృతి వైజ్ఞానిక కేంద్రం గురించి వివరించారు. భూమి పుట్టుకతో పాటు మనిషి శరీరంలోని ప్రతి భాగం కూడా ప్రకృతి వైభవమేనని చెప్పారు. మనం ఎక్కడికెళ్లినా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ ప్రతి ఒక్కరూ స్టీల్ బాటిళ్లు, స్టీల్ పరికరాలు వాడాలని సూచించారు. ప్రకృతిని కాపాడుకుంటూ జీవిస్తే మన జీవితం ఆరోగ్యకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా. జి. నాగయ్య మాట్లాడుతూ. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని గుర్తు చేశారు. మూఢనమ్మకాలను విడిచిపెట్టి సైన్సును నమ్మాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్. డి ప్రదీప్ కుమార్ వచ్చిన బృందాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శేఖరబాబు, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - గార్ల బయ్యారం సిఐ రవీందర్

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 27.**


జిల్లా ఎస్పి డా.శబరిష్ ఆదేశానుసారంగా శుక్రవారం గంధంపల్లి సెంటర్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గార్ల బయ్యారం సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు డిఫెన్సివ్ డ్రైవింగ్ గురించి,రోడ్డు భద్రత నియమాలను వివరించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నిర్లక్ష్యం,అతివేగం,ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన లోపం వలననే జరుగుతున్నాయని తెలిపారు.వాహనాదారులు డ్రైవింగ్ చేసే ముందు వాహనానికి బ్రేక్స్ పడుతున్నాయా లేదా ఆయిల్ లికేజి ఉందా,టైర్స్ సరిగా ఉన్నాయా.? లేదా.? అని చెక్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా హాస్పిటల్స్,స్కూల్స్ వద్ద వాహనాలను నెమ్మదిగా నడపాలన్నారు.చిన్న రోడ్డు నుండి హైవే రోడ్డు పైకి ఎక్కే ముందు నెమ్మదిగా చూసి వాహనాన్ని నడపాలని తెలియజేశారు.బయ్యారం మండలంలో గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వివరిస్తూ దానికి గల కారణాలను వివరించారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపరాదని నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనాల నడపరాదని మైనర్లకు డ్రైవింగ్ ఇవ్వకూడదని సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని,ఓవర్ లోడ్ వాహనాలను నడపారాదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## భద్రాచలం నడిబొడ్డున ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న భూ కబ్జాదాలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి రాష్ట్ర అధ్యక్షులు పాయం డిమాండ్...?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 27.**

భద్రాచలం ఐటీడీఏ ఆఫీసులో ఇన్ వార్డ్ లో గోడ్వానా సంక్షేమ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్ట శ్రీనివాస్ రావు దరఖాస్తు ఇస్తూ భద్రాచలం పట్టణంలో ముఖ్యంగా నడిబొడ్డున గత కొంత కాలం నుండి ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు సునాశ యంగా ఆక్రమించుకొని ఇష్టం వచ్చినట్లుగా అధిక రేట్లకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్న కబ్జాదారులపై ఇక్కడున్న ఉన్నతాధికారులు సబ్ కలెక్టర్. ఐటీడీఏ పీవో మరియు భద్రాచలం తాసిల్దార్ షెడ్యూల్ చట్టాలను పరిగణలోకి తీసుకోకుండా ఇక్కడున్న పంచాయతీ ఈవో ప్రభుత్వ భూములకు సైతం ఇంటి పన్నులు మంజూరు చేస్తూ సట్ట ఉల్లంఘనకు పాల్పడుతున్నారు .ఏజెన్సీ చట్ట ఉల్లంఘనకు పాల్పడుతున పంచాయతీ ఆఫీసు సరౌండింగ్లో మరియు భద్రాచలం పట్టణ మొత్తం అక్రమ బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్న చట్టం ఎటు పోతుంది ఏజెన్సీ చట్ట పరిధిలో అధికారులు ఎందుకు పనిచేయడం లేదని ఆరోపించారు. గతంలో పనిచేసిన ఐటిడిఏ పిఓ భద్రాచలం టౌన్ మొత్తం ప్రభుత్వ భూముల మీద సర్వే చేసిన రిపోర్టును ఐటీడీఏ పి ఓ. సబ్ కలెక్టర్ బహిర్గతం చేయాలని ఏజెన్సీ చట్టాల మీద ఏమాత్రం శ్రద్ధ వహించని ఐటిడిఏ పిఓ ఏపీ ఆర్ స్కూలు ప్రక్కనగల సర్వే నెంబర్ 50లో ప్రభుత్వ భూమిని కొంతమంది పెద్దలు ఆక్రమించుకొని దర్జాగా అమ్ముకొని సొమ్ము చేసుకున్న దానిపై రాష్ట్ర హైకోర్టులో కేసు నడుస్తున్నది మరియు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎల్టి ఆర్ కేసు కూడా నడుస్తున్నందున వలస వచ్చిన గిరిజనేత్రులు ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై నోటీసులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.



## హ్యాట్రిక్ విజయం సాధించి చరిత్ర సృష్టించిన కేసిరెడ్డి దంపతులు: బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్దన్

26వ వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డికి ఘన సన్మానం

నాలుగవసారి విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేసిన బీసీ జేఏసీ

**హుజూరాబాద్, ఫిబ్రవరి 27 మన నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 26వ వార్డు నుండి వరుసగా నాలుగవసారి కౌన్సిలర్ గా గెలుపొంది చరిత్ర సృష్టించిన కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి దంపతులను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ.. కేసిరెడ్డి దంపతులు హ్యాట్రిక్ విజయాన్ని అధిగమించి, వరుసగా నాలుగోసారి గెలుపొందడం వారి పనితీరుకు నిదర్శనమని కొనియాడారు. 26వ వార్డు ప్రజల హృదయాల్లో వారు సుస్థిర స్థానాన్ని సంపాదించుకోవడం అభినందనీయమని అన్నారు. గతంలో చేసిన అభివృద్ధి పనులకు తోడుగా, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. తమ సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి హుజూరాబాద్ పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, అందరికీ ఆదర్శవంతమైన కౌన్సిలర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు.వార్డు అభివృద్ధికి నిరంతర కృషి:తాము సాధించిన ఈ విజయం వార్డు ప్రజల నమ్మకానికి దక్కిన గౌరవమని, ప్రజలందరికీ ఎల్లప్పుడూ తోడునీడగా ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా కౌన్సిలర్ దంపతులు తెలిపారు.

పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, హుజూరాబాద్ మండల ఉప సర్పంచుల ఫోరం కన్వీనర్ వన్నాల శివాజీ, చీకట్ల సమ్మయ్య, బొడ్డు అయిలయ్య, తిరునగరి రమేష్, మామునూరు ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి మరియు బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.




# పౌష్టికాహారం అందించాలని డ్వాక్రా మహిళలకు తెలియజేస్తున్న

## హమాలి కాలని గ్రామ పంచాయతి సర్పంచ్ గుగులోత్ ప్రేమిందర్ నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 27.**

లక్ష్మీదేవి పల్లి మండలం హమాలీ కాలనీ ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటంతో పాటు క్రమశిక్షణతో భవిష్యత్తులో పిల్లలను ఉన్నతమైన చదువులు చదువుకునేలా ఇక్కడ నుండే తయారు చేయాలని పాఠశాల హెడ్మాస్టర్ భద్రమ్మ గారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని ఇది లేకపోవడం వల్ల పిల్లలకి ఇబ్బంది కలుగుతుందని సర్పంచ్ దృష్టికి పాఠశాల హెడ్మాస్టర్ భద్రమ్మ తెలియజేశారు, త్వరలోనే పాఠశాలకు సంబంధించిన ఈ గోడ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా సర్పంచ్ తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ హమాలి కాలని పంచాయతీ ఉపసర్పంచ్ తాళ్లపల్లి రాజు మరియ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## ఏనుగుల సుగుణమ్మ దశదిన కర్మల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 25.**

బయ్యారం మండలం ఇర్సులాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ ఏనుగుల రాకేష్ మాతృమూర్తి ఏనుగుల సుగుణమ్మ దశదిన కర్మల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి,అంగిరేకుల నాగేశ్వరావు,తమ్మిశెట్టి వెంకటపతి, ఉపసర్పంచ్ తొట్టి కృష్ణ,బానోత్ నాగరాజు,గట్ల గణేష్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




## వనపర్తి జిల్లా నూతన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిమ్యా నాయక్

**మన నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**



వనపర్తి జిల్లా నూతన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా ఖీమ్యా నాయక్ ఐఏఎస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్‌లో ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఆయన్ను కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా స్థానిక సంస్థల పనితీరును మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, వేగం, సమన్వయం ఉండేలా కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బి కేటగిరి వేతనాలను చెల్లించాలి

## - ఎఐటియుసి రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 27.**

కొత్తగూడెం నగరపాలక సంస్థల పరిధిలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బి కేటగిరి వేతనాలను చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.గురువారంనాడు కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని బిల్డింగ్ ఆఫీస్ తో పాటు వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న కంటార్డ్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మున్సిపాలిటీలను అప్గ్రేడ్ చేస్తూ కార్పొరేషన్లుగా మార్పు చేసిన నేపథ్యంలో కార్పొరేషన్ పరిధిలో నివసిస్తున్న ప్రజల అవసరాల నేపథ్యంలో పెరిగిన ఖర్చులను దృష్టిలో పెట్టుకొని సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న సీ కేటగిరి వేతనాలు స్థానంలో బి కేటగిరి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా విడుదల చేసిన కనీస వేతనాల జీవోలో పేర్కొన్నట్లుగా ఏ బి సి గా విభజించిన కేటగిరీలలో ప్రస్తుతం కార్పొరేషన్ గా కొత్తగూడెం మున్సిపాలిటీ ఏర్పడినందున తక్షణమే బి కేటగిరి వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సమస్య పరిష్కారానికి సింగరేణి



యాజమాన్యం సానుకూలంగా ముందుకు రావాలని,లేబర్ అధికారులు దీనిపై చర్యలు తీసుకొని అమలకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కె నరసింహా, వినోద, అనసూర్య, శాంత, లక్ష్మి, సంజీవరావు, రమణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వేతనాలపై రాష్ట్ర విద్య కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ పై నిరసన

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 27.**

తెలంగాణలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేతనాలపై ప్రభుత్వానికి రాష్ట్ర విద్య కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ పై తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్స్ ఎంప్లాయిస్ బయ్యారం మండల శాఖ తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.గురువారం విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వంకు అందించిన ఎడ్యుకేషన్ పాలసీ పర్ తెలంగాణ, 2026 సుదీర్ఘ రిపోర్టులో ఉపాధ్యాయులకు వేతనాలు మార్కెట్ ప్రమాణాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయనే అనే వ్యాఖ్యానం పూర్తిగా అనుచితమైనది,వాస్తవాలకు విరుద్ధమైనది అని టీఎస్ సిపిఎస్ఈయూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోత్ రవీందర్ నాయక్, గలిగా దస్తగిరి ఖండించారు.ఉపాధ్యాయుల జీతాలను ఎక్కువగా పేర్కొనడం వారి కృషిని తక్కువ చేసి చూపించే ప్రయత్నమే అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల జీతాలను అత్యధికంగా పేర్కొంటూ రిపోర్ట్ లో పెట్టడం సముచితం కాదు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారే కాదు,భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు సీనియారిటీ ద్వారా కాకుండా పారామీటర్ల ద్వారా అనడం అర్థరహితం.అవగాహన రాహిత్యం. సర్వీస్ రూల్స్ కు పూర్తి గా వ్యతిరేకం. ఎచ్ఎం పోస్టులకు 50% నియామకం ద్వార నీయమించడాన్ని కూడా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రధానోపాధ్యాయుల పోస్టులనుకేవలం పదోన్నతి ద్వారా మాత్రమే భర్తీ చేస్తున్నారు..అలాగే కొనసాగించడం సమంజసం..అలాగే కొనసాగించాలని కోరుతున్నాము. తహసీల్దార్,ప్రిన్సిపాల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తదితర పోస్టులు కు అనుభవం వలన ఇచ్చే




పదోన్నతులు ఈ మార్పును టీఎస్ సిపిఎస్ఈయూ బయ్యారం మండల శాఖ వ్యతిరేకిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్ టియు మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, తెలుగు భాష ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సుధాకర్,సిపిఎస్ ఉద్యోగులు అరుణ దేవి,హత్తి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఓ సరస్వతి బాయ్ ని వెంటనే బదిలీ చేయాలి

## మున్సిపల్ కమిషనర్ ను కోరిన ఆర్పీలు

**మన నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిది**

పట్టణంలోని అనేకమంది ఆర్పీలను మానసికంగా వేధిస్తున్న సిఓ సరస్వతి బాయ్ ని వెంటనే బదిలీ చేయాలని ఆర్పీలు వనపర్తి మున్సిపల్ కమిషనర్ను కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు కలిసిన ఆర్పీలు సిఓ సరస్వతి వారిపై ఫిర్యాదు చేసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత కొంతకాలంగా సివో సరస్వతి 2,5,14,15,18,19,22వ వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్పీలను విధి నిర్వహణలో తీవ్రంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్య పరిస్థితుల్లో ఆర్పీలు ఆసుపత్రికి వెళ్లిన శుభ కార్యక్రమాలకు వెళ్లిన, చివరికి చావు బతుకులకు వెళ్లిన కూడా తన అనుమతి తీసుకోవాలని ముఖం జారీ చేస్తుందని మొరపెట్టుకున్నారు. చావు దగ్గర ఉంటే సెల్ఫీ దిగి ఫోటో పంపించాలని, ఆసుపత్రులకు వెళితే ఆసుపత్రి బిల్లులు చూపించాలని తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందని వివరించారు. తోటి అధికారులతో మాట్లాడితే కూడా అక్రమ సంబంధాలు అంటగడుతుందని సీఈఓ సరస్వతి భాయ్ వేధింపులు తాళలేక కొందరు ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమయ్యారని బోరున విలిపించారు. సీఈఓ సరస్వతి వేధింపులు తట్టుకోలేక చాలామందికి బీపీ షుగర్ వంటి అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని తెలిపారు. ఆర్పీల ఆత్మగౌరవాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న సిఓ సర్వస్థితి బాయిని తక్షణమే ఇతర ప్రాంతానికి బదిలీ చేయాలని కమిషనర్ వెంకటేశ్వర్లును కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంధం మదన్, మెకానిక్ శీను ఆర్ పి లకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆర్పిల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గంధం సరస్వతి, శ్రీలక్ష్మి, బషీరాబేగం, ఖాతూన్, ముంత జయమ్మ, సువర్ణ, శిరీష, వాణి, కమలమ్మ, సాజిదా బేగం, రసీదా బేగం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే ఎర్రజెండా ధ్యేయం

## కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్‌కు అభినందనలు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి 27.**

విజయవాడ నగరంలో రానున్న ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరేసేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు.

తెలంగాణా రాష్ట్రం, కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ప్రథమ మేయర్‌గా ఎన్నికైన మూడ్ గణేష్ అభినందన సభ ఈ రోజు విజయవాడ దాసరి భవన్‌లో సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈశ్వరయ్య మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తగూడెం నగర పాలక సంస్థలో సిపిఐ ఒంటరిగా పోటీచేసి, 22 డివిజన్లను గెలుచుకుని, మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఆటో డ్రైవర్ స్థాయి నుండి కొత్తగూడెం మేయర్‌గా ఎన్నికైన కామ్రేడ్ మూడ్ గణేష్‌కు అభినందనలు తెలిపారు. ఒక సాధారణ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తను మేయర్‌గా చేయగలిగిన సత్తా ఒక్క కమ్యూనిస్టు పార్టీకే ఉంటుందన్నారు. ఆటో డ్రైవర్‌గా ఉండి, కమ్యూనిస్టు పార్టీ క్రియాశీలక కార్యకర్తగా మారి, సిపిఐలో చురుకైన వ్యక్తిగా గణేష్ మనగలిగాడన్నారు. నిజాయితీగా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజలతో మమేకమై కష్టపడే వారిని ప్రజలు ఎప్పుడు ఆదరిస్తారని మరోసారి రుజువైందని చెప్పారు. అలాగే కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల విజయంలో ఎంతో కీలకంగా వ్యవహరించి వారి గెలుపుకు బాటలు వేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాని మరియు సిపిఐ శ్రేణులను ఈ సందర్భముగా అభినందించారు. ధనస్వామ్య రాజకీయాలు ఏలుతున్న తరుణంలో కమ్యూనిస్టుల గెలుపు స్ఫూర్తిదాయకమన్నారు. రానున్న నగర కార్పొరేషన్ ఎన్నికలలో విజయవాడ నగరపాలకసంస్థపై సిపిఐ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం చేసిన పోరాటాలే ఈ గెలుపుకు మార్గదర్శకమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు పి.చంద్రనాయక్, తెలంగాణ గిరిజన సమాఖ్య నాయకులు దస్తూర్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నగర పార్టీ నాయకులు, మూలి సాంబశివరావు, కె.వి.భాస్కరరావు, అప్పురాబోతు రాము, పంచదార్ల దుర్గంబ, తాడి పైడయ్య , కొట్టు రమణరావు, తదితరులు పాల్గొన్నారు. అభివందనములతో జి. కోటేశ్వరరావు కార్యదర్శి ఏపీ




# కాకతీయనగర్ లో సైడ్ డ్రైనేజి పనులు ప్రారంభించిన సర్పంచ్

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 27.**

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల కాకతీయనగర్ లో ఐదు లక్షల రూపాయలతో సైడ్ డ్రైనేజి పనులను జిల్లా పరిషత్ నిధులతో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,పంచాయతీ సెక్రటరీ శ్రీధర్,వార్డు సభ్యురాలు పెద్దినేని శాంత,బానోత్ సునీత,బానోత్ అజయ్,బందెల కళింగ రెడ్డి,మూల్కూరి వీరారెడ్డి,కిసాన్ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు,నాయిని శ్రీనివాస్ రెడ్డి,నామ బాబురావు,నందగిరి భద్రయ్య,మండ రేణుక,తాటి జనార్ధన్, పులి మల్లయ్య,ప్రమోద్ రెడ్డి, చెరుకుపల్లి వెంకన్న,చిన్న బుజ్జి,కంకటి నారాయణ,బీరెడ్డి శ్రీనివాస్,కాసం రామాదేవి తదితరులు పాల్గొన్నారు.



# రహదారి భద్రత పై అవగాహన

**మన నేషనలిస్ట్ వాయిస్ నర్సింహులపేట ఫిబ్రవరి 27**

మహబూబాబాద్ జిల్లాతెలంగాణ ప్రభుత్వం రహదారి భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోంది. ప్రతి ఒక్కరూ రక్షణాత్మక డ్రైవింగ్ (Defensive Driving) పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించగలం అని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.నర్సింహులపేట మండలంలోని పెద్ద నాగరం ప్రాథమిక పాఠశాలలో స్క్రీన్ ఏర్పాటు చేసిస్థానిక ూ× సురేష్ విద్యార్థులు,ప్రజలు,వాహన డ్రైవర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ"మన ప్రాణాలు మన చేతుల్లోనే ఉన్నాయి. వేగం కాదు, సురక్షిత ప్రయాణమే ముఖ్యము" అని సూచించారు. పోలీసు ల ప్రధాన సూచనలు: మితమైన వేగంతో వాహనం నడపాలి.హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.మద్యం సేవించి వాహనం నడపకూడదు.మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవింగ్ చేయాలి.రహదారి నియమాలను కచ్చితంగా పాటించాలి.మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు ప్రమాదాలు పెరిగి మృతుల సంఖ్య అధికంరాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇచ్చి డ్రైవింగ్ చేయించడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు.




# క్రీడల్లో యువత తమ శక్తి సామార్థ్యాలతో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

## నారాయణరావుపేటలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 27.**

పాల్వంచ నేటి యువత క్రీడల్లో తమ శక్తి సామార్థ్యాలతో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని నారాయణరావుపేటలో యర్రపోతు పుల్లయ్య మెమోరియల్ కప్, సంతోష్ కుమార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచ, ములకలపల్లి, బూర్గంపాడు, లక్ష్మీదేవిపల్లి(కొత్తగూడెం) మండలాల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు ఈ పోటీలను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ, క్రీడలపై ఆసక్తి కనబరచాలన్నారు. ప్రస్తుత సమాజంలో చదువు తో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు పేట ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు, ఉప సర్పంచ్ యర్రపోతు సంతోష్ కుమార్, నాగారం దంతేలబోర ఎస్సీ కాలనీల సర్పంచ్ లలు స్వప్న, వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు జాలె జానకి రెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, వై. వెంకటేశ్వరరావు ( వై. వి), మెంటెం రాము, పి. పవన్ కళ్యాణ్, లక్ష్మి నారాయణ, నారాయణరావు పేట పంచాయితీ బోర్డు సభ్యులు పీ.వెంకన్న, మా. అక్షర కి. రంజిత్, గ్. హుస్సేన్, కిరణ్, వెంకటేశ్వర్లు, ప్రేమ్ చంద్, క్రీడాకారులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656